## ఆగస్టు 15 నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలి



16లో.. కలెక్టర్ భవేశ్‌మిశ్రా




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 13, జులై, 2023 16 పేజీలు


# పోటాపోటీగా నిరసన జ్వాలలు



15లో..

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్

గూడూరు, జూలై 12, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈ ధర్నా కార్యక్రమానికి హాజరు కాగా బస్టాండ్ సెంటర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్దం చేసారు.



## సబ్‌స్టేషన్ ముందు సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

భూపాలపల్లి, జూలై12, ప్రభాతవార్త

టీపీసీసీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విద్యుత్ డీఈ కార్యాలయం ముందు భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

12లో..

2 లో..



## పుట్టుక ఇక్కడే చావుఇక్కడే

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:

నిజాం వ్యతిరేక పోరులో అశువులు బాసినప్పుడు గిరిజనులు గిరిజనేతరలు అనే తేడా గుర్తుకురాలేదు, అనాడు కలిసి కట్టుగా నైజాం సర్కార్‌ను తరమికొట్టారు. ఆపోరులో కలిసే చనిసోయారు. ఇప్పట్టి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో నిజాం తుటాలకు బలైన గిరిజన, గిజనేతరులు ఉన్నారు. ఇప్పటికీ ఆ స్థూపంపై ఉన్నపేర్లే సజీవ సాక్ష్యం ఎప్పుడో 1930 లోపే అనేక మంది గిరిజనేతరులు గిరిజనులు కలిసిమెలిసి జీవంచడమేగాకుడా కలిసి వ్యవసాయం కూడా చేసుకున్నారు.

కాని గిరిజనేతరులను ఎవరు ఆదుకోవాలి

పోడు పట్టాలలో చోటు ఇవ్వని ప్రభుత్వం

1/70 యాక్టుతో గిరినేతరులకు ఏలాంటి హక్కులు లేకుండా పోయాయి.



16లో..

## బీసీ కులవృత్తుల, చేతి వృత్తుల ఆర్ధిక సహాయ ప్రక్రియను వేగవంతం చేయాలి

ప్రభాతవార్త- హన్మకొండ:

బీసీ కులవృత్తులు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్ధిక సహాయాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఎంపిడివోలను ఆదేశించారు.

## సీజనల్ వ్యాదులతో ప్రజలు ఇబ్బందులు పడొద్దు



16లో..

జిల్లా కలెక్టర్ కె.శశాంక



16లో..

## సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

గూడూరు మండల సభలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

అన్ని శాఖలపై చర్చ లేకుండానే ముగింపు

# రైతులను నట్టేట ముంచిన కేసీఆర్

## కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్

## ఐనవోలులో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**ఐనవోలు,ప్రభాతవార్త**

ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ల ద్వారా మిల్లులకు తరలిస్తే ఆ యజమానులతో సీఎం కేసీఆర్ కుమ్మకై క్వింటాకు 9కిలోల వరకు తరుగు తీసి రైతులను నట్టేట ముంచారని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అమెరికాలోని తానా సభలో ప్రసంగించిన మాటల భావాన్ని కేసీఆర్, కేటీఆర్‌లువక్రీకరించి నింద మోపడం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ రైతు ప్రభుత్వమైతే సాదాబైనామాకు దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ ఎందుకు పూర్తి స్థాయిలో పట్టాలతో పాటు రుణమాఫీ చేయలేదన్నారు. రాష్ట్రంలో ఏ సబ్‌స్టేషన్ నుండి 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారో ఫామ్‌హౌస్ నుండి బయటకు వచ్చి నిరూపించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సాదాబైనామా ద్వారా పట్టాలు, ఎకరానికి రూ.15వేల రైతుబంధు, ఏకకాలంలో రూ.2లక్షల వరకు ప్రతి రైతుకు రుణమాఫీతో పాటు అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తామన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేటి చిరంజీవిరావు, అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్, మహిళా మండల అధ్యక్షురాలు ఇల్లందుల ఎలిషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల భాస్కర్, పైండ్ల సంపత్, మహ్మద్, రాజారపు వెంకన్న, మదూరి మల్లేశం, గిరక రాజు, గాడుదుల రాములు, నాయకులు కట్కూరి బాబు, బుర్ర సతీష్, బుర్ర యాకాంబ్రం, రిపిక ఎల్లస్వామి, రహీమ్‌ఖాన్, గడ్డం రమేష్, బొల్లేపల్లి సంపత్, కంజర్ల రాజు, వీరస్వామి, మజ్జిగ రాములు, జిల్లా బాబు, ఇలసారపు రాజు, బోళ్ల అశోక్, కాటబోయిన సంపత్, ఆనందం, శ్రీను, కాటబోయిన పరమేష్, బొల్లెబోయిన రవి, కావటి మల్లయ్య, కుమారస్వామి, మజ్జిగ శ్రీకాంత్, దోమకొండ హరీష్, మరుపట్ల రాజారామ్, నెలూట్ల ప్రవీణ్ , నమిండ్ల నవీన్, సింగారపు దిలీప్, ఆకులపెల్లి నగేష్, సింగారపు సురేష్, దేవేందర్, గొనె భాస్కర్, అనుముల శ్రీను, యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



# అడవి శాఖలో తునికాకు డబ్బులు గోల్‌మాల్ ..?

## కూలీల పొట్ట గొట్టిన ఫారెస్టు అధికారుల దురాగతం

## లభోధిభోమంటున్న వందలాది పేద కుటుంబాలు

## 5 రేంజీల్లో లక్షల నిధులు గల్లంతు చేసిన పెద్దోళ్ళు

## ఖరీఫ్ సాగుకు దోహదపడేవని కులీల ఆందోళన

## టీఏజీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి చిరంజీవి ఆరోపణ

**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ గ్రామాలలో కూలీలకు రావాల్సిన తునికాకు డబ్బులు అటవీ శాఖలో గోల్‌మాల్ జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. అడవిలో చెట్టు పుట్ట తిరిగి ఆకు సేకరించి అమ్ముకున్న డబ్బులు ఇప్పటి వరకు కూలీలకు చెల్లించకపోవడంలో ఫారెస్టు అధికారులు అంతర్యమేమిటని పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులు రేంజ్ కార్యాలయాలకు వచ్చినట్లు తెలిసిందని, గిరిజన సంఘాల నాయకులు అంటున్నారు. ఒక్కొక్క ఇంటిలో రూ.20వేలు, ఒకరికి రూ.5వేల వంతున, నలుగురు సభ్యులకు రూ.20వేలు ఈ విధంగా గ్రామంలో 50 నుండి 100 కుటుంబాలు చిన్న చిన్న గ్రామాలలో 15లక్షలు మేజర్ గ్రామం అయితే 80లక్షలు ఈ విధంగా మేడారం, నార్లాపురం, క్లస్టర్‌లలో కోటి రూపాయలు, కొడిశల రేంజ్‌లో బంధాల, లింగాల గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇటువైపున ఆదివాసీ గిరిజనులు నివసిస్తున్నారు. ఒక్కొక్క ఇంటిలో రూ.50వేలు, రూ.80 వేల నుండి కోటిపైనే వస్తాయి. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి చిరంజీవి పైన తెలిపిన గ్రామాలలో పర్యటించారు. తునికాకు కూలీలకు రావాల్సిన డబ్బుల విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. అటవీ శాఖ రేంజ్ కార్యాలయాల ఎదుట కూలీలతో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా తాడ్వాయి, మేడారం, కొడిశల, పసరా, రేంజీల్లో ఆగిపోయిన తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.



# వాడి వేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

## ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాలి

## డిప్యూటేషన్ల విషయంలో డిఈఓపై ఫైర్

## ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గైర్హాజరుపై సీరియస్

## త్వరలో 1100 యూనిట్ల ఎంపిక

## జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

**ములుగు టౌన్ ప్రభాతవార్త:**

ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ములుగు జిల్లాకు కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని జిల్లాలోని అధికారుల పనితీరు సంక్షేమ పథకాలను విజయవంతంగా, పారదర్శకంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందించడంలో వారధులుగా పనిచేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ఉండాలని జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అధ్యక్షతన సమావేశం వాడి వేడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో నీటి పారుదల వైద్య ఆరోగ్య జిల్లా విద్యా రంగం, ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా వ్యవసాయశాఖ ఆర్అండ్‌బి, భూగర్భ గనులు, బిసి వెల్ఫేర్, విద్యుత్, ఉద్యానవన, మిషన్ భగీరథ, వెటర్నరీ, ఫిసరీస్, ఎక్సైజ్, సెర్ఫ్, జిల్లా పంచాయతీ, మైనార్టీ సంక్షేమం తదితరుల శాఖల ప్రగతి నివేదికలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో భాగంగా నీటి పారుదల శాఖ తరపున ఈఈ అప్పలనాయుడు ఈ సమావేశానికి హాజరై ప్రగతి నివేదిక తెలుపగా ఏటూరునాగారంలో గతంలో వచ్చిన వరదల మూలంగా ముప్పు కరకట్ట నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. జిల్లా విద్యా వాఖ తరపున జిల్లా అధికారి ఫాణిని పాల్గొనగా గోవిందరావుపేట, మంగపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై స్థాన చలనం కల్గించడం జరుగుతుందని, ఎవ్వరిని అడిగి ఈ డిప్యూటేషన్లు ఇస్తున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులను సమాచారం అందించాల్సిన అవసరం లేదా అని గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి అడుగగాసభ సభ్యులు ఫైర్ అయ్యారు. సర్వ శిక్షా అభియాన్‌లో భాగంగా ఎమ్మార్పీ ఉద్యోగులకు గత మూడు నెలల నుండి జీతాలు అందని విషయం గురించి సభా సభ్యులు తమ దృష్టికి ఈ విషయం ఉద్యోగులు తీసుకవచ్చారని, ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా ఏం చేస్తున్నారంటూ మందలించారు. తదితర శాఖల నుండి తదితరులు సమావేశానికి హాజరై ప్రభుత్వ నివేదికలను వివరించారు.

### దివంగత జడ్పీ చైర్మన్‌కు ఘన నివాళీ

దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌కు జడ్పీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ప్రారంభానికి ముందు సభా సభ్యులు, అధికారులు అంచరితో కలిసి ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మౌనం పాటించి ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు సకినాల భవాని, రుద్రమదేవి, పాయం రమణ, తల్లాడి పుష్పలత, తుమ్మల హరిబాబు, కరమ్ చంద్ గాంధీ, కో ఆప్షన్ సభ్యులు వలి యాబీ, రియాజ్ మిర్జా, ఎంపీపీలు గంద్రకోట శ్రీదేవి, బుర్ర రజిత, గొంది వాణిశ్రీ, సూడి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ సిఈఓ ప్రసూన రాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పుట్టుక ఇక్కడే చావుఇక్కడే

(మొదటి పేజీ తరువాయి..)

వరుసలు పెట్టి పిలుచుకునే వారు అయితే నాడు గిరిజనులతో కలిసి అనేకమంది నిరుపేద గిరిజనేతరులు పొట్ట నింపుకోవడం కోసం పోడు కొట్టుకుని దానిపైనే ఆధారపడి బతుకుబండిని లాగుతూవచ్చారు వస్తున్నారు. ఈ పోడు వ్యవసాయంలో దళితులు కూడా ఉన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉన్న వారికోసం ప్రభుత్వం గిరిజన చట్టాలను 1970లో 1/70 యాక్టు ప్రభుత్వాలు తేవడంతో గిరినేతరులకు ఏలాంటి హక్కులు లేకుండా పోయాయి. ఒకవిదంగా గిరిజన ప్రాంతాలలోచుట్టపు చూపుగానే ఉండటం తప్ప ఏమీ చెయ్యలేని పరిస్థితిలో గిరినేతరులు ఉన్నారు.

వీళ్లతో పాటు రాజ్యాంగం కలిపించిన ఏలాంటి హక్కులు కూడా దళితులకు లేవు అగ్రకులాలతోనే సామనం ఏజెన్సీలోని దళితులు. ఇతర బిసి కులాలు కూడా. ప్రభుత్వం 1970కు ముందు ఉన్న గ్రామాలను గుర్తించి నాడు పోడు కొట్టుకుని జీవిస్తున్న గిరినేతరులకు దళితులకుపోడు పట్టాలు ఇవ్వవచ్చు కాని పాలకులు గిరిజనేతరులపట్ల కఠినంగా ఉండటంతో ఒక్కగిరినేతరునికూడా పోడు పట్టారాలేదు. పాత ఓటరు లీస్టును చూసినా తెలిసి పోతుంది. గిరిజన చట్టాలు రాక ముందు అనేక పంచాయితీలకు గిరినేతరులు సర్పంచులుగా ఉన్నారు. దాన్ని బట్టైనా ఇవ్వవచ్చు న్యాయబద్ధంగానే గిరిజన చట్టాలు రాకముందు సాగులో ఉన్న గిరినేతలరుకు పట్టాలు ఇవ్వడాని ఏమి అభ్యంతరం. కాని ప్రభుత్వం గిరినేతరుల పట్ల ఎందుకో సవతి తల్లి ప్రేమచూపించినట్లుగానే ఉంది. గిరినేతరుల ఓట్లుకావాలి కానిపోడుకు పట్టాలు ఇవ్వరు. బారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోనే జీవిస్తున్నా రాజ్యాంకల్పించిన హక్కులకు నోచుకోకుండానే ఉన్నామని దళితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టంతెచ్చిన సమయంలో గ్రామాలకు వచ్చి ఏజెన్సీచట్టం తెస్తున్నామని గ్రామాలలో చర్చపెట్టిఉంటే నాడు గిరినేతరుల కూడా ఒప్పుకుని ఉంటే గిరినేతరులు నాడే అగ్రామాలనువదిలి ఏజెన్సీ చట్టం లేని గ్రామాలకు వెళ్లిఉండేవారు. ఇప్పట్టికి ఏజెన్సీలోకి గిరినేతరులకు చాలామందికి ఈ చట్టం ఉందని తెలియదు చదువుకున్న వారికియమాత్రమే తెలుస్తుంది ఎందుకంటే ఏలాంటి ఉద్యోగాలు రావు, పదవులు రావు అన్ని గిరినులకే ఇప్పుడు పోడుకు కూడా పట్టాలు రాకపోవడంతో ఈ చట్టం వల్లనే రావడం లేదనేది ఇప్పుడు తెలిసింది. పుట్టుక ఇక్కడే చావు ఇక్కడే కాని గిరిజనేతరులు పోడుకు మాత్రం హక్కులేదంటుంది ప్రభుత్వం. అసలు ప్రభుత్వం ఏజెన్సీలోని గిరినేతరులకు సంబందించి ఏదో ఒక నిర్ణయం తీసుకుని ప్రకటించాల్సిన అవసరం ఉంది.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో సీపీఎం నాయకుడు మృతి

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

బ్రెయిన్ స్ట్రోక్‌తో సీపీఎం నాయకుడు కొల్లు మల్లారెడ్డి బుధవారం సాయంత్రం మృతి చెందారు. మండలంలోని పసర గ్రామానికి చెందిన కొల్లు మల్లారెడ్డి గత నాలుగు రోజుల క్రితం కళ్ళు తిరిగి పడిపోవడం జరిగింది. కుటుంబ సభ్యులు మల్లారెడ్డిని వరంగల్ మక్స్ కేర్ ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ స్ట్రోక్ అని ఆపరేషన్ చేశారు. చికిత్స పొందుతూ మల్లారెడ్డి బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యవసాయంతో పాటు హమాలీ పనులు నిర్వహించే కొల్లు మల్లారెడ్డి సిపిఐ(ఎం) పార్టీలో మొదటి నుండి చురుకైన పాత్ర పోషిస్తూ కొనసాగుతున్నాడు. మల్లారెడ్డికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రతిరోజు తమతోపాటు ఉషారుగా పనిలో పాల్గొనే మల్లారెడ్డి ఆకస్మాత్తుగా పడిపోవడం ఆపరేషన్ మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నామని అతని మిత్రులు, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు తెలుపుతున్నారు.

# సామాజిక కార్యకర్త పారిశుద్ధ్య పనులు

## చెత్త కుప్పలను తొలగించిన తుమ్మల రామకృష్ణ

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

పారిశుద్ధ్య కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గోవిందరావు పేట గ్రామంలో నీ గ్రామ పంచాయితీ సిబ్బంది గత వారం రోజులుగా సమ్మెచేస్తూ, జాతీయ రహదారి పక్కన చెత్త పేరుకు పోయినా, పట్టించు కోవడం లేదు అని, అంతేకాకుండా కార్యాలయమునకు సంభదించి ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం లేదు, ఈ విషయాన్ని గమనించి గోవిందరావుపేట మండల సామాజిక కార్యకర్త తుమ్మల రామకృష్ణ తానే స్వయంగా రిక్షా సహాయంతో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా రామ కృష్ణ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు సమ్మెలో పాల్గొన్న సందర్భంగా గ్రామంలో చెత్త పేరుకు పోయి, అకాల వర్షాల వల్ల చెత్త కుళ్లిపోయి, ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకావం ఉంది, కార్మికుల సమ్మె అయ్యే వరకు గ్రామస్థులు కానీ వ్యాపారస్థులు, ఎప్పటికప్పుడు చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని, గ్రామంలో ప్రతి ఒక్కరూ సామాజిక కార్యకర్త అయ్యి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్ని చేస్తున్న రామకృష్ణను గ్రామస్థులు అభినందించారు.

# ప్రభుత్వానికి చెడుపేరు రాకుండా చూడాలి




**ములుగు, జూలై 12, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ ఎన్నో సంక్షే పథకాలను ప్రవేశపెడుతూ ములుగు జిల్లాకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తూ అభివృద్ధి చేస్తున్నారని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. జడ్పీ సర్వ సభ్య సమావేశం బుధవారం ఏర్పాటు జరుగగా జడ్పీటీసీలు, ఎంపీపీలు, అధికారులు హాజరయ్యారు. అయితే ములుగు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చెడుపేరు తెచ్చే అధికారులను సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ప్రధానంగా సమావేశానికి ఎలాంటి నివేదికలు లేకుండా వచ్చిన అటవీశాఖ అధికారులను మందలించారు. జిల్లా విద్యాశాఖలో అక్రమ డిప్యూటేషన్లో ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. రైతు వేదికలలో శిలా ఫలకాలు ఏర్పాటు చేయాలని, పారదర్శకంగా దళిత బంధు లబ్దిదారుల ఎన్నిక జరుగాలని, త్వరలో 1100 యూనిట్ల ఎంపిక పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. గోవిందరావుపేట మండలం, మంగపేట మండలాలలో ఉపాధ్యాయులను డిప్యూటేషన్ వేస్తున్నారని, ఎవరిని అడిగి డిప్యూటేషన్లు వేస్తున్నారని స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాల్సిన అవసరం లేదా అని ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. డా. అల్లెం అప్పయ్య హాజరై మాట్లాడుతూ జిల్లాలో మలేరియా వ్యాధి చాలా వరకు తగ్గిందని, డ్రై డే, ఫ్రై డే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వాజేడు మండలం పేరూరు గ్రామంలో 108 వాహనం ఒక్కటి ఏర్పాటు చేయాలని స్థానిక జడ్పీటీసీ తల్లాడి పుష్పలత కోరారు. ఆసుపత్రి సూపరిండెంట్ గైర్హాజరుపై సభ్యులు మండిపడ్డారు. అటవీశాఖ తరపున ఎలాంటి సమాచారం లేకుండా సమావేశానికి హాజరైన అధికారిణి ఎఫ్‌డిఓ జోగేందర్ పూర్తి సమాచారం లేకుండా ఎందుకు వచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి, డిపిఒ వెంకయ్య, జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్, జడ్పీటీసీలు గై రుద్రమ దేవి, సకినాల భవాని, తుమ్మల హరిబాబు, పుష్పలత, కరంచంద్ గాంధీ, కో ఆప్షన్ సభ్యులు వలియాబీ, రియాజ్ మీరా, ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్, బుర్ర రజిత, సూడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**నర్సంపేట, జూలై 12, ప్రభాతవార్త** రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాటలను నిరసిస్తూ బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్‌లోని పలు గ్రామాలలో దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. మండలంలోని లక్నేపెల్లి, రామవరం, ముగ్ధుంపురం, చంద్రయ్య పల్లి, ఇటుకాలపల్లిలతో పాటు పలు గ్రామాలలో కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 24 గంటల ఉచిత విద్యుత్‌ను రైతులకు ఇవ్వడం దండగ అనడం సరైనది కాదని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావిలో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా చేసి బుధవారం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కోసం 24గంటలు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తుంటే దండుగ అనడం సరికాదన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, యార శ్రీనివాస్, చేరాలు, మహేష్, రాజు, అశోక్, శ్రీను, అనిల్, ఆనందం, రాజేశ్వరరావు, సాంబయ్య పాల్గొన్నారు. నాచినపల్లిలో రైతులకు మూడుగంటల కరెంటు చాలని ఉచిత విద్యుత్‌ను ఎత్తివేయాలని సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ధర్మారెడ్డి, జంగారెడ్డి, జనార్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. కాగా మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ఉపసర్పంచ్ కత్తియాకాంబ్రం, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, తెప్ప శంకర్, మోడెం రాజమౌళి, బీరం ప్రభాకర్‌రెడ్డి, పత్రి కిరణ్, రవికుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయ రంగంపై, రైతులను చులకనగా చూడటంతో పాటు రైతులకు మూడు గంటల సాగు విద్యుత్‌ను అందిస్తే సరిపోతుందని అనుచిత వాఖ్యలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. మండల స్థాయి నాయకులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్!

**పరకాల- ప్రభాతవార్త**

రైతన్నలకు కరెంటు సరఫరా విషయంలో టిపిసిసి చీఫ్‌రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలపై బిఆర్ఎస్ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే తన మాటలను వక్రీకరించాలని రేవంత్‌రెడ్డి అనడంతో బిఆర్ఎస్ వర్గీయుల నిరసనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ సైతం పరకాలలో పోటా పోటీకి దిగాయి. బుధవారం పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద బిఆర్ఎస్ వర్గీయులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయగా పూర్తిగా కాలే వరకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పైగా పరకాల నుంచి హన్మకొండ, హుజురాబాద్, అంబాల ప్రధాన రహదారుల్లో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. తదనంతరం కాంగ్రెస్ వర్గాలు నిరసన మొదలుపెట్టి అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసిఆర్ దిష్టిబొమ్మ దహనానికి కాంగ్రెస్ వర్గీయులు పూనుకోగా అడ్డగించడానికి పోలీసులు ప్రయత్నం చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ వర్గీయులు దిష్టిబొమ్మకు నిప్పుపెట్టారు.

# చెన్నారావుపేటలో పోటాపోటీగా దిష్టిబొమ్మలు దగ్ధం





**చెన్నారావుపేట, జూలై 12, ప్రభాతవార్త** చెన్నారావుపేట మండల కేంద్రంలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం పోటాపోటీగా దిష్టిబొమ్మల దగ్ధం చేపట్టారు. రైతులకు 24 గంటలకు బదులు 8గంటల ఉచిత కరెంటు సరిపోతుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యల పట్ల బిఆర్ఎస్ నాయకులు బగ్గుమన్నారు. ముందుగా ప్రధాన రహదారిపై మండల కన్వీనర్ కందికృష్ణారెడ్డి, రైతుబంధు కన్వీనర్ బుర్రి తిరుపతిల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పిసిసి అధ్యక్షులు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి వాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడిందన్నారు. ఇలాంటి పార్టీని ప్రజలు తరిమికొట్టాలన్నారు. రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం శ్రమిస్తుందన్నారు. ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు పక్షపాతిగానే ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, సొసైటి చైర్మన్ మురహరి రవి, సర్పంచ్ అనుముల కుమారస్వామి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, బాల్నె వెంకన్న, గఫర్, రాంరెడ్డి, కొండవీటి ప్రదీప్‌కుమార్, కంది కృష్ణచైతన్య, జంగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

కాగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బిఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి వాఖ్యలను వక్రీకరించారని తెలంగాణ ఏర్పడ్డాక విద్యుత్ సంస్థ పీకల్లోకి అప్పుల్లో కూరుకుపోయిందంటూ ఇందుకు నిరసనగా వారు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. అనంతరం ప్రధాన రహదారిపై వారు ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ దేశానికి వెలుగును ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందన్నారు. ఇప్పటికే విద్యుత్ సంస్థ రూ.87వేల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. అలాంటి వాటిని పక్కనపెట్టి బిఆర్ఎస్ నాయకులు కేవలం రేవంత్‌రెడ్డిని టార్గెట్‌గా పెట్టుకున్నారన్నారు. దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఉంటుందన్నారు. ఒక రైతే కాక వ్యవసాయ అనుబంధ సంఘాలు, బడుగు బలహీన నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి ఆరోపణలను తప్పించుకునేందుకే బిఆర్ఎస్ నాయకులు ఇలా చేస్తున్నారన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ సిద్దెన రమేష్, తప్పెట రమేష్, అమిరోద్దీన్, రమేష్, జయరాజు, కుమారస్వామి, ఆరోగ్యం, లింగయ్య, సారయ్య, వీరయ్య, చెవ్వ వెంకన్న, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## రైలుపట్టాల మధ్య గుర్తుతెలియని మృతదేహం



**గార్ల, జూలై12 ప్రభాతవార్త:** గుండ్రాతిమడుగు గార్ల రైల్వేస్టేషన్ల మధ్య గల రైలు పట్టాల మధ్యన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు డోర్నకల్ రైల్వే జిఆర్‌పి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాతి మడుగు గార్ల రైల్వే స్టేషన్ల మధ్యగల 454/10-12 కి.మీ పోల్‌నంబర్ల రైల్వే పట్టాలమధ్యన సుమారు 45సంవత్సరాల లోపుగల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించడం జరిగిందని, బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని రైలునుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం అన్నం ఫౌండేషన్ సహాయంతో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, మృతుడి ఆచూకి తెలిస్తే 9490332143 సంప్రదించాలని ఆయన సూచించారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి



**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త** పురుగుమందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మండలంలోని దామరవంచ గ్రామానికి చెందిన కన్నుంతరెడ్డి మహిపాల్‌రెడ్డి (45) బుధవారం మృతి చెందాడు. రెండు రోజుల క్రితం ఇంటి వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా వెంటనే అతడిని గూడూరు, ఆ తర్వాత హనుమకొండ ఆసుపత్రులకు చికిత్సకై తరలించారు. తాగుడుకు బానిసై ఏ పని చేయకుండా తిరుగుతున్నాడని మందలించినందుకు తమ కొడుకు పురుగులమందు తాగాడని మహిపాల్‌రెడ్డి తండ్రి రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు మురళీనాయక్, మండలపార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయక్, ఎంపిటిసి కత్తి స్వామిలతో పాటు పలువురు మహిపాల్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పెసా మొబిలైజర్ మృతి



**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త** గూడూరుకు చెందిన పెసా మోబిలైజర్, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గుగులోతు వెంకన్న (45) బుధవారం మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధ పడుతున్న వెంకన్న వైద్యం చేయించుకుంటున్నాడు. ఈ క్రమంలో పరిస్థితి విశమించి బుధవారం తెల వారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపిపి సుజాత, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్, మాజీ బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌నాయక్, కత్తి స్వామిలతో పాటు ఆయా పార్టీల నాయకులు వెంకన్న మృతదేహాన్ని సందర్శించి శ్రద్దాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఐక్యత లేని కాంగ్రెస్‌కు అడ్రస్ ఘల్లంతు

**చెన్నారావుపేట, జూలై 12, ప్రభాతవార్త** సమిష్టి విధానాలు లేక నాయకుల మధ్య ఐక్యత కొరవడి తంటాలు పడుతున్న కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో అడ్రస్ ఘల్లంతు అవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని జోజిపేట నారాయణతండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 కుటుంబాలు బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు కార్యకర్తల బలం ఎంతో అండగా ఉందన్నారు. ఇప్పటికే సంక్షేమ అభివృద్ది పథకాలతో సంక్షేమ అభివృద్ధి పథకాలు ఎంతో విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. వీటికి ఆకర్షితులయ్యే ఎంతో మంది కార్యకర్తలు బిఆర్ఎస్ వైపు వస్తున్నారన్నారు. బిఆర్ఎస్ సునామీకి కాంగ్రెస్ కాకవికలం అవుతుందన్నారు. తాము జోజిపేట నారాయణతండా గ్రామానికి గతంలో లేని విధంగా ఎంతో అభివృద్ది చేశామన్నారు. గ్రామ సర్పంచ్ అంద్ర విజయరాణి బాలజోజి, వైస్ ఎంపిపి కందికృష్ణారెడ్డి, జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, రైతుసమన్వయసమితి జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, మండల బాధ్యులు బుర్రి తిరుపతి, మాజీ జడ్పీటిసి జున్నుతుల రాంరెడ్డి, చెన్నారావుపేటమల్లయ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కరెంటు పేరుతో కేసీఆర్ మోసం

**-కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



**మల్హర్‌రావు, జూలై 12, ప్రభాతవార్త**

రైతులకు ఉచిత కరెంటు పేరుతో ప్రజలను కేసిఆర్ మోసం చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. టిపిసిసి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలో మండల పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ నాయకుల తప్పుడు ప్రచారానికి నిరసనగ సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈనిరసన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, ఎంపిటీసీ ఏనుగు నాగరాణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిర్రి సమ్మయ్య, కేశారపు చంద్రయ్య, లింగన్నపేట శ్రీధర్, మేనం సత్యనారాయణ, ఇందారపు ప్రభాకర్, దుర్గాప్రసాద్, పల్లెర్ల మధు, రాజసమ్మయ్య, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయం..

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి**



**కాటారం, జూలై 12, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ సాధనే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధథ్యక్షుడు మంతెన చిరంజీవి అన్నారు. బుధవారం ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధత సాధనకై ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి, ఎంఎస్‌పి కాటారం ఇంచార్జ్ చంద్రగిరి అశోక్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి మండల కన్వీనర్ ఎసకే వస్తాజ్, ఎమ్మార్పీఎస్ కాటారం మండల వర్కింగ్ ప్రసిడెంట్ గద్దల మహేష్, కాటారం మండల ఎమ్మార్పీఎస్ కార్యదర్శి కోరాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**కాటారం, జూలై 12, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కేసిఆర్ దిష్టిబ్మొను దగ్ధం చేశారు. టిపిసిసి రేవంత్ రెడ్డి మాటలను బిఆర్ఎస్ పార్టీ వక్రీకరిస్తుందని అన్నారు. ఉచిత విద్యుత్ సరఫరా పేరుతో చేస్తున్న అక్రమాలకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను కాటారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలపుతున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, చీమల వెంకటస్వామి, కుమ్మరి అశోక్, కొట్టె ప్రభాకర్, కొట్టె శ్రీహరి,టివి రమణ, గడ్డం కొమురయ్య, గద్దల రమేష్, కొసరి భాస్కర్, తెప్పెల నరేష్, దుర్గం రాజబాపు, చీర్ల తిరుపతి రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిల్లా సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**రాయపర్తి, జులై 12, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అద్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు గారే నర్సయ్య, సూదుల దేవేందర్, ఎంపిటిసి బిల్లా రాధికసుభాష్‌రెడ్డి, ఎండి నయీమ్, చెవ్వ కాశీనాథం, వెంకటేశ్వర్లు, గురునాథం, యాకుబ్‌రెడ్డి, ఐత కుమార్, పిరాని వెంకన్న, చందు, మల్లేష్, వెంకట్‌రెడ్డి, వసుంధర్‌నాయక్, గారే వెంకన్న, మనన్, గారే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన

**రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సునీల్ కుమార్**



**ఏటూర్‌నాగారం, జూలై 12, ప్రభాతవార్త:**

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనుచిత వాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉప సంహరించుకొని రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయాన్ని తెలంగాణ ప్రజలు, రైతాంగం త్రీవంగా ఖండించాలని అన్నారు. రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ రైతులక 24 గంటల పాటు విద్యుత్ , రైతు బంధు, రైతు భీమా, ఎరువులు మరియు విత్తనాలు అందిస్తూ దేశ వ్యాప్త రైతులకు అందించాలనే సంకల్పంతో ఆప్‌కి బార్ .. కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్న నేత కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం చేసుకోవడానికి రైతులకు విద్యుత్ సౌకర్యం లేక , విత్తనాలు, ఎరువులు కాలంలో అందక అప్పులు చేసి ఆత్మ హత్యలు చేసుకున్న సంఘటనలు కో కొల్లలని అన్నారు. అన్నం పెట్టే రైతే దేశానికి వెనుముక అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రైతన్నలందరూ కేసీఆర్‌కు అండగా ఉన్నారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, ఎంపిటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చందబ్రాబు, జాడి భోజారావు, కాళ్ల రామకృష్ణ, కాళ్ల రామకృష్ణ, భట్టు రమేష్, కొండాయి చిన్ని, మందపల్లి చంద్రం, వావిలాల ముత్తయ్య, మహిళా అధ్యక్షురాలు ఈసం స్వరూప, బండి లక్ష్మీ, కొండగొర్ల తిరుపతి, రాంనర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**ఏటూర్‌నాగారం, జూలై 12, ప్రభాతవార్త:**

పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. నిరవధిక సమ్మె చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల దీక్ష శిబిరాన్ని బుధవారం కాంగ్రెస్ జిలాన అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్స వడ్ల వెంకన్న మరియు కాంగ్రెస్ నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులు,సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షులు ఆయూబ్‌ఖాన్, సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, వావిలాల చిన్న యల్లయ్య, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, చెన్నూరి బాలరాజు, కొండగొర్ల పోచయ్య, కట్కూరి రాధిక, నాయకులు,పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



**మల్హర్‌రావు, జూలై 12, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదు మూడు గంట విద్యుత్ చాలంటూ టిపిసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగ్గుమన్నారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని హనుమాన్ సెంటర్‌లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్, మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పిలుపు మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్యాల రామారావు, కోట రవి, వాల యాదగిరి రావు, తాండ్ర మల్లేష్, బూడిద మల్లేష్, లింగరావు, బాపు, సమ్మయ్య, శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికలు దీక్షకు బిఎస్‌పి మద్ధతు



**మల్హర్‌రావు, జూలై 12, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలో పంచాయతీ కార్మికులు చేపట్టిన ఏడో రోజు సమ్మెకు బుధవారం బిఎస్‌పి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న, మండల పార్టీ అధ్యక్షుడు గుగ్గిల్ల రాజ్ కుమార్‌ల ఆధ్వర్యంలో బిఎస్‌పి నాయకులు మద్ధతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పంచాయతీ కార్మికులు ఇనత్యం శ్రమ దోపిడికి గురవుతున్నారని కార్మికుల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ బిఎస్‌పి అని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్, మండల నాయకుఉల నక్క మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల పంపిణీ

**రాయపర్తి, జులై 12, ప్రభాతవార్త**

మండలంలోని సన్నూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో సేవా తరణి అధ్యక్షుడు వజినపల్లి శేలజ, సమక్షంలో బుదవారం లయన్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, పిడిజి జన్మదినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి రేయిన్ కోట్, గ్రామస్తులకు జూట్ బ్యాగులను పంఇపణి చేశారు. ఈ సందర్భంగా పర్యావరణం మీద అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని నిరోదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీసీటీ లయన్ రేగూరి వెంకన్న, రీజియన్ చైర్‌పర్సన్ డా.వి.శారధ, సేవా తరుణి అధ్యక్షులు వజినపల్లి శైలజ, ప్రధాన కార్యదర్శి శ్రీదేవిరెడ్డి, ట్రేజరర్ సోమ రజిని, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రేగూరి శ్రీదేవి, తరుణి సభ్యులు కూస పద్మావతి, సర్పంచ్ నల్లమాస సారయ్య, నర్సయ్య, లయన్ దారం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

**- నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- హన్మకొండ:
24గంటల ఉచిత విద్యుత్ ముసుగులో రైతులను మోసం చేస్తున్నది కేసిఆర్ అండ్ కంపెనీ రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిది రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పిన మాట తప్పారని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి విమర్శించారు. టిపిసిసి ఆదేశాల మేరకు రైతులకు సంబంధించిన ఉచిత విద్యుత్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ కుట్ర పూరితంగా తప్పుడు ప్రచారం చేస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు నిరసనగా



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాజీపేట 62వ డివిజన్‌లో సోమిడిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించిన నిరసన తెలియజేశారు. విద్యుత్ సంస్థలు వద్ద కమీష నర్ల కక్కుర్తి పడి వ్యవసాయానికి 24 గంటలు ఇస్తున్నామని కేసిఆర్ మాట్లాడుతున్నారన్నారు. తొమ్మిదేండ్లలో విద్యుత్ సంస్థను 60వేల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనుడు కేసిఆర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపోవడంతో రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుట్ర పూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల అంజనేయులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకూష్, ఎంపీ రాజు, సమత, నాగపూరి లలిత, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్ల వాసుదేవ్‌రెడ్డి, ఇప్పా శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, డివిజన్ అధ్యక్షులు పోగుల సంతోష్, సింగారపు రవిప్రసాద్, వల్లపు రమేష్ తదితరులు ఉన్నారు.




## మధ్యాహ్న భోజన కార్మికుల కలెక్టరేట్ ధర్నా

ప్రభాతవార్త- హన్మకొండ:
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన రెండు వేల రూపాయల వేతనాన్ని ఏరియర్స్‌తో సహా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ



మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జూలై 10, 11, 12తేదిలలో టోకెన్ సమ్మె హనుమకొండ జిల్లాలో జయప్రదంగా ముగిసిందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట బుదవారం మధ్యాహ్న భోజన కార్మికులు రెండు గంటల పాటు ధర్నా చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలి సిఐటియు జిందాబాద్ పెండింగ్ బకాయిల్ని వెంటనే ఇవ్వాలి గుర్తింపు కార్డులు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిడికొండ రజిత, సక్కుబాయి, కవిత, శాంత, సమ్మక్క, స్వప్న, రాధమ్మ, కలమ్మ, రజిత, రాజమ్మ, కరుణ, రమాదేవి, నిర్మల, ప్రేమలత, పద్మ, లక్ష్మి, వసుంధలతో పాటు 14 మండలాల నుండి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

రాయపర్తి, జులై 12, ప్రభాతవార్త
రాష్ట్రంలో వ్యవసాయనికి 24గంటల ఉచిత కరెంట్ రద్దు చేయాలని అనుచిత వాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుదవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదని అన్నారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధనాలు బయట పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మార్గం సారంగం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. నయీమ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు గారె నర్సయ్య, సుదుల



దేవేందర్, మునావత్ అమ్మిమాంజనాయక్, గూడెల్లి శ్రీలత శ్రీనివాస్, లేతాకుల సుమతి యాదవరెడ్డి, భూక్య వెంకట్‌రామ్‌నాయక్, తారశ్రీ, రాజబాబు, ఎంపిటిసి ఐత రామ్ చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, రామారావు, మచ్చ సత్యం, చేవు కాశీనాథం, అయిత కుమార్, చందు మల్లేష్, అనిరెడ్డి, యాకుబ్‌రెడ్డి, సదాశ్రీను, ముద్రబోయిన సుధాకర్, చందురాముయాదవ్, వెంకట్‌రెడ్డి, గురునాథం, గద్దం సుధాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి

**-బిఆర్ఎస్ నేతలు**



పరకాల జులై 12, ప్రభాతవార్త
రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమికొట్టాలని పరకాల బిఆర్ఎస్ నేతలు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను, చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్‌స్టేషన్ చౌరస్తాలో రాస్తారోకో చేసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు రద్దు చేస్తామన్న రేవంత్‌రెడ్డి ముమ్మాటికి రైతుల ద్రోహి అన్నారు. తెలంగాణ రైతాంగానికి ఉచిత కరెంటు రైతుబంధు రైతుబీమా వంటి పథకాలను అమలు పరుస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుంటే 24 గంటల ఉచిత కరెంటును రద్దు చేస్తాం అనడంలో కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో తెల్లమ్మయిందన్నారు. సీఎం కేసిఆర్ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే కాంగ్రెసోళ్ల ఓర్వలేదని అన్నారు. వారి ప్రభుత్వం వస్తే ఉచిత కరెంటును రద్దు చేసి కేవలం మూడు గంటల కరెంటు మాత్రమే ఇవ్వాలని రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడం హాస్యాస్పదం అన్నారు. రేవంత్ కక్షపూరిత మాటలు బట్టి ఆయనకు రైతులపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, దళితబంధు కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ, సీనియర్ నాయకులు చందుపట్ల రమణారెడ్డి, దగ్గ విజేందర్‌రావు, పాపుశెట్టి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్‌లు గుండెబోయిన నాగయ్యయాదవ్, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్**

రాయపర్తి, జులై 12, ప్రభాతవార్త
టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై టిఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. రైతులకు సంబంధించిన ఉచిత విద్యుత్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ కుంట్ర పూరితంగా తప్పుడు ప్రచారం చేస్తూ రేవంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలకు నిరసనగా మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది ఏండ్లలో విద్యుత్ సంస్థలను 60వేల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్నా ఆదరణను చూసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపోవడంతో రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ



నాయకులూ కుట్రలు పన్నుతు దుష్ప్రచారం చేస్తున్నారనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల మీద పేద ఉన్నది కాబట్టి ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ ఉచిత విద్యుత్ ఫైల్ మీద సంతకం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి పార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కావాలనే రైతులను ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మహమ్మద్ టౌన్, అధ్యక్షుడు మచ్చ రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి. అఫ్రోజ్, మండల నాయకులు పెండ్లి మహేందర్‌రెడ్డి, కోతి వీరన్న, వశపాక రాజు, ఎల్లారెడ్డి, కుంట రాజు, సోడెపు శ్రీనివాస్, మునవత్ వెంకన్న, బొమ్మెర కళ్యాని, డిజె శ్రీను, గుగులోతు యాకుబ్, కుంట రాజేష్, రియాజ్, కందికట్ల యాయ్య, రామ్మూర్తి, పీరని ప్రవీణ్, రమేష్, రవి, నవీన్, రాజశేఖర్, గారె మధు, ఫిరోజ్, దేవేందర్, ప్రభాకర్, వెంకటేశం, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను బలోపేతానికి ప్రభుత్వ కృషి

ప్రభాతవార్త- హన్మకొండ:
ఒక్కరి కోసం అందరం అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా అనేక రంగాల వారు సహకార సంఘాలుగా



ఏర్పడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఒకరికి ఒకరు అండగా నిలబడుతూ సహకార సంఘాలని బలోపేతం చేశారని తెలిపారు. అదేవిధంగా సహకార సంఘాల విజ్ఞప్తి మేరకు సహకార కళాశాల ఏర్పాటు కొరకు మంత్రి వర్యులు నిరంజన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌ని కోరిన వెంటనే హన్మకొండ అంబేద్కర్ భవన్ పక్కన స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కావున కళాశాల ఏర్పాటు కొరకు ఈ నెల 15వ తేదిన భూమిపూజ కార్యక్రమం అనంతరం అంబేద్కర్ భవన్‌లో సహకార సంఘాల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున సభ్యులు అందరు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అర్ధనగ్న ప్రదర్శనతో జీపీ జెఏసీ నిరసన

**- డిమాండ్‌ల సాధనలో ఏడవ రోజు**



పరకాల, జులై 12, ప్రభాతవార్త
గ్రామపంచాయతీ కార్మికులు, తెలంగాణ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ తమ డిమాండ్ల సాధన కోసం ఏడవ రోజున బుదవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ మండల అధ్యక్షుడు కొరె సంతోష్‌కుమార్ మండల ఉపాధ్యక్షుడు సిలువేరు జగ్జీవన్ మాట్లాడుతూ పల్లెలను శుభ్రం చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టను పెంచుతూ పంచాయతీ కార్మికులు చేస్తుంటే వారి జీవితాలతో ప్రభుత్వం చలగాటం ఆడుతుందని, కనీస ఉద్యోగ భద్రత గాని, గుర్తింపు కార్డులు గానీ, పిఎఫ్ సౌకర్యం గాని, ఈఎస్ఐ సౌకర్యము కానీ లేవని దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అందరికీ 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని ప్రమాదభీమా 10లక్షల రూపాయలు వర్తింప చేయాలని ఈ డిమాండ్ సాధన కోసం సాగుతున్న సమ్మెను విచ్ఛిన్నం చేయుటం కోసం కొంత మంది ప్రయత్నం చేస్తున్నారని జీపీ కార్మికుల ఐక్యతతో ముందుకు సాగుతూ విజయం సాధిస్తామని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేపీస్ నాయకులు శ్రీనివాస్, ఆనందరావు, కిరణ్, ఐలయ్య, సాంబయ్య, రమేష్, సౌందర్య, తిరుమల యశోద తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



నర్సంపేట, జూలై 12, ప్రభాతవార్త

పిసిసి సూచన మేరకు మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత నాణ్యత గల కరెంట్ 24 గంటల విద్యుత్తును అందించాల్న ప్రధానమైన డిమాండ్‌తో నర్సంపేట జాతీయ రహదారి 365పై సబ్ స్టేషన్ ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తుంటే ఇరువైపుల బారులు తీరిన వాహనాలు నిలిచిపోవడం జరిగింది. నర్సంపేట సిఐ పులి రమేష్, ఎస్సై బొజ్జ రవీందర్ విచ్చేసి ధర్నా కార్యక్రమాన్ని బలవంతంగా విరమింపజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో ఏ మాత్రం కూడా చూపించింది లేదు. రైతులకు ఉచిత విద్యుత్తును అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే ఈ రోజు బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయదారులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని గొప్పలు చెప్పుకునే తప్ప నాణ్యమైన విద్యుత్తును కనీసం 8 గంటలు కూడా రైతులకు అందించిన దాఖలాలు లేవు ఇది ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ మీద అబాండాలు మోపడం సరైనది కాదు. ఈ రోజు దొడ్డిదారిన ఉచిత కరెంట్ అని చెప్పుకుంటూ అదనపు డిపాజిట్లను అదనపు బిల్లులను వసూలు చేస్తూ ఇకపక్క కుటీర కలెక్షన్ల మీద దోపిడీ చేస్తు ఉన్నారు.

**నెక్కొండలో..**

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేసిఆర్ దిష్టిబొమ్మను నెక్కొండ మండల కాంగ్రెస్ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24గంటల విద్యుత్ సరఫరా అనేది బోగస్ అంటూ మండిపడ్డారు. విద్యుత్ సంస్థలను సుమారు 60వేల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనత కేసిఆర్ ప్రభుత్వందే అన్నారు. ప్రభుత్వం మోసపూరిత మాటలకు నిరసనగా ఆందోళనకు శ్రీకారం చెట్టిన కాంగ్రెస్‌పై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, బక్కి అశోక్, రావుల హరీష్‌రెడ్డి, రాచకొండ రఘు, కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, మూసిన శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, బక్కి సురేష్, రావుల మహిపాల్‌రెడ్డి, సింగం ప్రశాంత్, పొలిశెట్టి భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

ప్రతిపక్ష నాయకుల బొమ్మలను దగ్ధం చేయడం సరికాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, వేముల ఇంద్రదేవ్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, సర్పంచ్ పెండ్యాల మమత రాజు, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

రాష్ట్ర ప్రభుత్వం 24గంటల నాణ్యమైన విద్యుత్ రైతాంగానికి ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కనీసం ఐదు గంటలైనా నాణ్యమైన కరెంటును రైతాంగానికి అందించడం లేదని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా సబ్‌స్టేషన్ల ముందు నిరసన తెలియజేయడంతో పాటు ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను బుధవారం గద్దం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

నర్సంపేట, జూలై 12, ప్రభాతవార్త

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహించడం ఈ బంద్‌లో విద్యార్థులు పాల్గొని వామపక్ష విద్యార్థి సంఘాలు పాల్గొని జయప్రదం జరిగింది. ఈ మేరకు స్థానిక నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించిన బంద్ కార్యక్రమం సజావుగా కొనసాగింది. ఈ సందర్భంగా గుర్రం అజయ్ (పిడిఎస్‌యు), దిడ్డిపార్థసారథి(ఏఐఎస్ఎఫ్), నరేష్(పిడిఎస్‌యు), పైసా గణేష్(ఎస్ఎఫ్ఐ), సందీప్(యుఎస్ఎఫ్ఐ), బోట్ల నరేష్(ఏబిఎస్ఎఫ్) మాట్లాడారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ ఫీజుల దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలంటి చర్యలు తీసుకోకుండా విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులకు పైగా గడుస్తున్న యూనిఫామ్ ఇవ్వలేదు, కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదు, చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుద్ధ్య కార్మికులు లేరు, అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదు. త్రాగు నీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గోల్లుమంటుంది. మన ఊరు మన బస్తీ మన బడి నిధులు గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిగాయి. కానీ ఎక్కడ సరిగ్గా పాఠశాలలు ఉపయోగపడింది లేదు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారింది. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంకా అందివ్వలేదు. లెక్చరర్స్ లేరు, ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. అన్ని జిల్లాల్లో బంద్ విజయవంతం చేయడం జరిగింది. విద్యార్థి లోకానికి వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు అర్జున్ విక్రమ్ ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, నరేష్, మహేష్, శ్యామ్, సుమంత్, కళ్యాణ్, శ్రీకాంత్, సురేష్, రవి, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

చెన్నారావుపేట, జూలై 12, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం అర్ధనగ్నప్రదర్శన చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక విజయవంతంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో అర్ధనగ్నప్రదర్శన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి అబ్బదాసి అశోక్, మండల అధ్యక్షుడు కంచ దూదలయ్యల ఆధ్వర్యంలో వారు నిరసన కొనసాగించారు.

**కాంగ్రెస్ నాయకుల సంఘీభావం..**

కాగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు దీక్ష వద్దకు చేరుకొని సమ్మె చేస్తున్న కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. డిమాండ్లు నెరవేరే వరకు కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాక య్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, భద్రునాయక్, ఎస్టీ, మౌనార్టీ సెల్ అధ్యక్షులు వీరన్ననాయక్, అమిరోద్దీన్, సురేష్, నర్సు నాయక్, అనుమ నాయక్, జయరాజు, అరుణ్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా మడేలయ వేడుకలు

చెన్నారావుపేట, జూలై 12, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామంలో మడేలయ వేడుకలు రజక కులస్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. తమ ఆరాధ్యదైవమైన గ్రామ సమీపంలోని ఉన్నటువంటి మడేలయకు వారు మొక్కులు చెల్లించుకొని పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారికి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనుషులు చాగంటి రాజు, సంగెం రామచంద్రు, వెంకన్న, అశోక్, శివకోటి, కొమ్మాలు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



మడేలయను పూజ చేసుకొని రజకులు పిల్లా పాపలతో కుటుంబ సభ్యులతో తరలివెళ్లారు.




## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరడం అంతా బూటకం

చెన్నారావుపేట, జూలై 12, ప్రభాతవార్త



తమ కార్యకర్తలు, నాయకులు ఏ ఒక్కరు కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరలేదని ఇదంతా వారి బూటకమని మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండలంలోని జోజిపేట నారాయణతండా గ్రామంలో 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరినట్లు ఆ పార్టీ నాయకులు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. అంతే తప్పా తమ పార్టీ నుండి ఎవరు ఆ పార్టీలో చేరలేదన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తీవ్రంగా ఖండించారు. అంతేగాక మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని నాయకులే లేరంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేస్తే గుణపాఠం తప్పదన్నారు. ఎవరు ఏందనేది మండల ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. ఎన్నికల గడువు సమీపిస్తున్నందున కార్యకర్తలు, నాయకులంతా ఐక్యంగా ఉండి నర్సంపేటలో మూడు రంగుల జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, తప్పెట రమేష్, సిద్దెన రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, చిట్టె లింగయ్య, జోరు వీరయ్య, ఆరోగ్యం, ఎల్లగౌడ్, హంస భద్రయ్య, చందు, దిలీప్, జైపాల్‌రెడ్డి, వీరేంద్రనాద్, విజేందర్, లచ్చు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదు

నెక్కొండ, జూలై 12, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘం మండల అధ్యక్షుడు భూక్య నరేష్ అన్నారు. బుధవారం 7వ రోజు సమ్మెలో భాగంగా అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య నరేషన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెండింగ్‌లో వేతనాలను వెంటనే చెల్లించాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి కారోబార్ బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శిగా నియమించాలన్నారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. యస్‌కేడేఇన్సు రెన్స్ స్కీమ్ అమలు చేయాలి అక్రమ తొలగింపులు ఆపాలి. పంచాయతీ కార్మికుల జీతాల కోసం ప్రభుత్వ ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలన్నారు. వారాంతపు సెలవు, పండుగ పూట జాతీయ అంతర్జాతీయ సెలవులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాషా, వెంకటేశ్వర్లు, కిషోర్, బర్ల రాజు, రవిమదర్, సాయిలు, వీరస్వామి, హైమ్మ, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి సన్మానం

నర్సంపేట, జూలై 12, ప్రభాతవార్త

ఏబిఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, యుఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు బోట్ల నరేష్ ఏబిఎస్ఎఫ్ కార్యదర్శి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దిడ్డి పార్థసారథి, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలిచెర్ల సందీప్, ఎస్ఎఫ్ఐ నాయకులు పైసా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా నర్సంపేట(విద్య హబ్) ప్రాంతంలోని ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేస్తున్న ఐటీవల కాలంలో నర్సంపేట ప్రాంతానికి నూతన మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఐక్య విద్యార్థి సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ములుగులో భూక్య వ్యూహం

పేదల పక్షపాతి భూక్యదేవ్ సింగ్
ప్రణాళికాబద్ధంగా ముందుకుపోతున్న వైనం
నియోజకవర్గంలో మూడు ఆత్మీయ సమ్మేళనాలు
ములుగు జిల్లా కేంద్రంలో సక్సెస్ అయిన సమ్మేళనం



ములుగు, జూలై 12, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో భూక్య దేవ్‌సింగ్ మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) తన రాజకీయ భవిష్యత్తులకు రాచబాట వేసుకుంటున్నారు. ఒక ప్రణాళికబద్ధంగా, వ్యూహాత్మకంగా తనకంటూ ఒకమార్కుతో ఆయన మొదటి నుండి వ్యూహరచన చేసుకొని ముందుకు పోతునా న్నరు. తన రాజకీయ నేపథ్యానికి అన్నీ తానై తనకు నచ్చిన విధంగా ప్రజాభిప్రాయంతో ప్రజాక్షే త్రంలో దూసుకుపో తున్నారు, తనకున్న ఒక మంచి ఉద్యోగాన్ని ప్రజల సంక్షేమం కోసం త్యాగం చేసి 16 సంవత్సరాల ముందుగానే విఆర్ఎస్ తీసుకొని రాజకీయ రణక్షేత్రంలో అడుగిడినాడు. మొదటి నుండి ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టి ప్రజలకు చేరువయ్యాడు. ములుగు మండలం రాంచంద్రాపురం గ్రామానికి చెందిన భూక్య దేవ్ సింగ్ ఉన్నత చదవులు చదివి మున్సిపల్ కమీషనర్ ఉద్యోగం సంపాదించి ప్రజలకు వృత్తిపరంగా ఎంతో సేవచేశారు. రామచంద్రాపురం గ్రామం నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన జమున బాయి-లింబా నాయక్ ల నాలుగో సంతానంగా దేవ్‌సింగ్ జన్మించి ఎంతో పట్టుదలతో బిఎస్‌సి, బిఈడి, ఎంఎస్‌సి ఇనార్గానిక్ కెమిస్ట్రీ వరకు చదవాడు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్యా వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే ఎంతో పట్టుదలతో చదువుకొని గ్రూపు 2 లో మున్సిపల్ కమీషనర్ గా ఉద్యోగం సాధించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, గుంటూరు, చిత్తూరు, చీరాల, అద్దంకి, మదనపల్లి, నరసరావుపేట, కాకినాడ, తెలంగాణలో మహబూబ్ నగర్, కరీంనగర్, లో పనిచేసుకుంటూ 2021 లో వాలంటరీ రిటైర్మెంట్ సర్వీసు తీసుకోవడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో 15 సంవత్సరాలు, తెలంగాణలో 6 సంవత్సరాలు ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తించారు. ఉద్యోగంలో ఉంటూనే 2003 నుండి నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు చదువు పరంగా స్టడీ మెటీరియల్ అందించి ఆదుకున్నారు. 2010 లో కృష్ణానది వరవాహక ప్రాంతంలో వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోగా భూక్య దేవ్ సింగ్ మున్సిపల్ కుటుంబం పరంగా సేకరించిన విరాళాలు మొత్తం రూ. 10,18,208 లు అప్పటి ముఖ్యమంత్రి కే.శే. రోశయ్యకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద అందజేసి తన ఔన్నత్యం చాటుకున్నారు. అంతటితో ఆగక రెండు లారీల లోడ్ బియ్యం సేకరణ చేసి ఒకటి రేపల్లె మరొకటి కర్నూలు జిల్లాకు పంపించి వరదలలో ఆస్తులు పోగొట్టుకున్న పేదవారికి బియ్యం పంపిణీ చేశారు. ప్రస్తుతం వాలంటీర్ రిటైర్మెంట్ తీసుకున్నాక భూక్య దేవ్ సింగ్ గత రెండు సంవత్సరాలుగా ములుగు జిల్లాలో పర్యటిస్తూ పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 5213 స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు కానిస్టేబుల్ పోటీ పరీక్షకు నిరుద్యోగులకు 916, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 371, గ్రూపు-1 417, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం 1881, దుప్పట్ల పంపిణీ 4517, జూట్ బ్యాగులు 75000, గ్రూపు - 2 383, గ్రూపు-4 512 ఇతరేతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు 86 స్టడీ మెటీరియల్ ఇవ్వడంతో పాటు ఎంతో మందిని కరోనా సమయంలో ఆదుకున్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రభుత్వం ఇస్తే గౌరవ వేతనాన్ని 5 నెలల జీతాన్ని పేద విద్యార్థిని, విద్యార్థుల కోసం, 1 నెల జీతం, వికలాంగులు, అనాధాల కోసం, 3 నెలలు, స్త్రీ సంక్షేమం కోసం మిగతా 3 నెలలు, రైతుల సంక్షేమం కోసం ఇలా వచ్చే జీతాన్ని 5 సంవత్సరాలు ప్రజల కోసమే ఇస్తానని భూక్య దేవ్ సింగ్ పేర్కొంటున్నారు. కాగా తాను ములుగు నియోజకవర్గంలో వ్యూహాత్మకంగా ముందుకు పోతూ రానున్న ఎన్నికల్లో విజయం సాధించ చాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇప్పటి నుండి ములుగు నియోజకవర్గంలో ములుగు, ఏటూరు నాగారం, కొత్తగూడ మండల కేంద్రాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి తన మద్దతుదారులకు కూడగట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల తీరుపై ములుగులో బిఆర్ఎస్ నిరసన

రైతు వ్యతిరేకులు కాంగ్రెస్ నాయకులు
రైతులకు వ్యతిరేకంగా మాట్లాడితే ఖబర్దార్
ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగ జ్యోతి
బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్

ములుగు, జూలై 12, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మున్సిపల్ మరియు ఐటి శాఖ మంత్రి కేటిఆర్ సూచన మేరకు ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ములుగు పట్టణంలో జాతీయ రహదారిపై బుధవారం తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతితో పాటు బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి, బాదం ప్రవీణ్‌లు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ దండగా అంటున్నాడని, దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల ఎంతో ప్రేమ ఉందో అర్థమవుతుందని తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని అది జీర్ణించుకోలేని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులను ఆగం చేయడానికి కంకణం కట్టుకున్నారని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రైతులారా ఒక్కసారి ఆలోచించండి మోటర్లకు మీటర్లు బిగించే బిజెపి అవసరమా, ఉచిత కరంటు వద్దంటున్న కాంగ్రెస్ అవసరమా తెలంగాణ ప్రజలు పునరాలోచించాలని వారు ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగల మార్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు మీ ఆటలు సాగవని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ తీసేస్తామని అంటునా న్నరని, బ్రోకర్ల దందాను పెంచిపోషించి రైతులను ఆగం చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సాగునీరు లేక, కరంటు లేక రైతులు నానా అవస్థలు పడ్డారని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జడ్పీటీసీలు తుమ్మల హరిబాబు, గై రుద్రమ దేవి, సకినాల భవాని, పాయం రమణ, తల్లడి పుష్పలత, వలియాబీ, ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బుర్ర రజిత సమ్మయ్య, సూడి శ్రీనివాస్ రెడ్డి, గొంది శ్రీవాణి, డిసిసిబి డైరెక్టర్ మాద్దుల రమేష్, ఏటూరునాగారం ఆత్మ



చైర్మన్ దుర్గం రమణయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేశ్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు శీలం మధు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, మల్లూరు ట్రస్టు బోర్డు చైర్మన్ ముకుందం, ములుగు టౌన్ ప్రసిడెంట్ చెన్న విజయ్, గోవిందరావుపేట రైతు బంధు సమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు కేశెట్టి కుటుంబరావు, పీఏసీఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాపాలాల్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, ఇంచర్ల సర్పంచ్ మోరె రాజయ్య, ఎంపీటీసీ లాల్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, ఊట్ల మోహన్, గద్దం భద్రయ్య, గుండేటి రాజు యాదవ్, తిరుపతి, బొచ్చు సమ్మయ్య, కోట సురేష్, నాజర్ ఖాన్, గజ్జి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వైద్యురాలు భవ్యశ్రీ

వెంకటాపురం(నూగూరు), జూలై 12, ప్రభాత వార్త: మండల పరిధిలోని మరికాలలో ఎధిర వైద్యశాల అద్వర్యంలో వైద్యురాలు భవ్యశ్రీ ఆరోగ్యశిబిరం భుధవారంనాడు ఏర్పాటు చేశారు. గ్రామంలోని గ్రామస్తులకు వైద్యపరిక్షలు నిర్వహించారు అనారోగ్యంగా ఉన్నవారి రక్తనమూనాలు సేకరించారు జ్వరపీడితులకు మందులను అందజేశారు ఈసందర్భంగా అమె



మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా కోతమేర రక్షణ పొందవచ్చు అని వర్షకాలం కావడండంతో వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత శుభ్రతతోనే వాటిని రాకుండా దూరం చేయగలము అన్నారు ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ యాకలక్ష్మీ,ఎమ్ఎల్‌హెచ్‌పి జ్యోతి,ఎఎన్ఎంలు ఆదిలక్ష్మీ,సూర్యకుమారి తదితరులు పాల్గోన్నారు.

# ములుగు వార్త

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్




ములుగు, జూలై 12, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కలవల రవీందర్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైనందున బుధవారం ఇచ్చిన బంద్ పిలుపు విజయవంతం అయిందని వారన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యను గాలికి వదిలేసిందని, పిల్లలు తక్కువ ఉన్నారనే నెపంతో కొన్ని వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులిస్తూ, ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో ఇవ్వాలని, 2 జతల పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. మన ఊరు మన బడి బస్తీ పథకాన్ని అన్ని స్కూళ్లకు వర్తింపజేయాలని, పెంగింగ్ స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి మోరె లక్ష్మణ్, సాయి చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టళ్లలో సౌకర్యాల కల్పనకై వినతి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని
కలిసిన ములుగు నాయకులు మురళీ కృష్ణ
శ్రీకాంత్ గౌడ్, మాచర్ల నాగేశ్వర్ రావు, బక్కి నవీన్ పటేల్



ములుగు, జూలై 12, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో బీసీల సమస్యలపై మరియు బీసీ హాస్టళ్లలో జరుగుతున్న విద్యార్థుల సమస్యలపై బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నివాసంలో ములుగు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ బట్ట మురళీ కృష్ణ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో బీసీల సమస్యలను బీసీ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల సమస్యలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. క్రిష్ణయ్యతో చర్చించడం జరిగింది. బీసీ వసతి గృహాలలో సరైన సౌకర్యాలు లేవని, వర్షాకాలం సమయంలో త్రాగునీరు సౌకర్యం బాత్‌రూం లకు డోర్లు లేకపోవడం, కరెంటు లేకపోవడం, చదువుకోవడానికి ఇన్వర్టర్లు లేకపోవడం, మెనూ ప్రకారం విద్యార్థులకు సరైన భోజన వసతి కల్పించాలని కృష్ణయ్యకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ కన్వీనర్ శ్రీకాంత్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మాచర్ల నాగేశ్వర్ రావు, బక్కి నవీన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## గూడూరు మండల సభలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## అన్ని శాఖలపై చర్చ లేకుండానే ముగింపు



గూడూరు, జూలై 12, ప్రభాతవార్త: వర్షాకాలం ప్రారంభమైనందున అధికారయం త్రాగంమంతా సీజనల్ వ్యాధుల విస్తృతి పట్ల అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదేశించారు. గూడూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగి మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. మండలసభలో కొన్ని శాఖల పనితీరుపై సమీక్షించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యల దిశగా వైద్యాధికారులతో పాటు అందరు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగమయ్యేలా చర్యలు చేపడుతూ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాలన్నారు. ప్రజాప్రతినిధుల పట్ల అధికారులు గౌరవ భావంతో మెదలాలని, వారు చెప్పే సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద మండలానికి ఐదువేల గృహాలు మంజూరయ్యాయని, దళితబంధు, బీసీ రుణాల కొరకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. దళితబంధుకు సంబంధించి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. శాఖల వారీ సమీక్షలో భాగంగా మండలంలోని గుండెంగ, రాంసింగ్ తండా ప్రాంతాలలో విద్యుత్ లైన్ల ఏర్పాటు కొరకు 800 పోల్స్, 32 ట్రాన్స్ ఫార్మర్లు ఉపయోగించినట్లు విద్యుత్ అధికారులు ఇచ్చిన నివేదిక అవాస్తవమని, తప్పుడు నివేదికలతో తప్పుదోవ పట్టిస్తున్నారని అక్కడి ఎంపిటిసి కిషన్ ఆరోపించారు. విద్యుత్ సమస్యల పట్ల అధికారులు సరైన విధంగా స్పందించడంలేదని చెప్పడంతో అయోధ్యాపురం ఎఐ అమ్ములుపై ఎమ్మెల్యే ఆ గ్రహం వ్యక్తం చేసారు. అక్కడి నుండే విద్యుత్ ఎస్ఇకి ఫోన్ చేఇ ఎఇని భద్రాచలం పంపించాలంటూ కోరారు. విద్యా శాఖ సమీక్ష సందర్భంగా కూడా పలువురు ఆరోపణలు లేవనెత్తారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సక్రమంగా వెళ్లడం లేదని ఆరోపించారు. పర్యవేక్షణ పటిష్టం చేయాలన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేసిన పనులకు పేమెంట్లు రావడం లేదని గూడూరు సర్పంచ్ రమేష్‌నాయక్ ఆరోపించారు. ఎర్రకుంటతండా గ్రామపంచాయతి పరిధిలో ఉన్న సమస్యలపై అధికారులు పట్టించుకోవడం లేదని, మండలసభలో ప్రస్తావించిన వాటిని అక్కడికే వదిలేస్తున్నారని ఆ గ్రామ సర్పంచ్ రాజశేఖర్ ఆరోపించారు. మూడేళ్లుగా ఆశ వర్కర్ నియామకం చేపట్టడంలేదన్నారు. పిహెచ్‌సిలలో ఆరోగ్యమహిళ కార్యక్రమం పట్ల వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. తొలుత సమావేశంలో అధికారుల హాజరు శాతాన్ని పరిశీలించినప్పటికీ ఆ తర్వాత అన్ని శాఖలపై సమీక్ష పూర్తి చేయకుండానే మండలసభను ముగించారు. ఎంపిపి బానోతు సుజాతమోతీలాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలి



భూపాలపల్లి, జూలై 12, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ప్రవేశపెట్టిన కార్గో సర్వీస్‌లను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా డిప్యూటి సీటీఎం భానుకిరణ్ కోరారు. భూపాలపల్లి పట్టణంలోని ఆర్టీసి ప్రయాణ ప్రాంగణంలో రెగ్యూలర్ కార్గో సేవలను వినియోగించుకుంటున్న వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్గో సర్వీసుల ద్వారా మెరుగైన పార్సిల్ సర్వీస్ సేవలను అందిస్తుందని అన్నారు. ప్రవేట్ సంస్థలకు కన్నా అతి తక్కువ ధరలకు సేవలను అందిస్తున్నందున వినియోగించుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అధికారులు వేణుగోపాల్, శ్రావణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టాలి




మహబూబాబాద్, జూలై 12, ప్రభాతవార్త

దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టపరంగా నేరస్తులకు శిక్షపడేవిధంగా కృషిచేయాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. బుధవారం టౌన్‌పోలీస్‌స్టేషన్‌లో డిఎస్పిలు,సిఐలు, ఎస్సైలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పిమాట్లాడుతూ.. జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వర పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. తమ పరిధిలో జరిగే నేరాలలో పకడ్బందీగా విచారణ చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కేసు విచారణలో ప్లాన్ ఆఫ్‌యాక్షన్ చేసుకొని విచారణ చేపట్టాలని, పార్ట్-1, పార్ట్-2 స్టేట్‌మెంట్ రికార్డు, సిడిఎఫ్ ఫీల్‌చేయుట, రిమాండ్ డైరీ, చార్జీషీట్ ఫీల్‌చేయుట తదితర అంశాలపై ఆయా కేసులలో ఫైల్‌లను పరిశీలించి ఎస్‌హెచ్‌వో లకు సూచనలు చేశారు. బ్లూకోల్ట్స్,పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు వారికి తగు సూచనలు చేయాలని ఆదేశించారు. ప్రాపర్టీ నేరాలపై నిఘా ఉంచి దృష్టిసారించాలని అన్నారు. సస్పెక్ట్ షీట్స్‌పైన అధికారుల నిఘా ఉండాలన్నారు. నేరాల నియంత్రణ చేయడంలో సీసీకెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ప్రతిగ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు.

# కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ

కమలాపూర్ జూలై12 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులను మోసం తన స్వార్థం కోసం రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ పై వివరించిన దానిని బిఆర్ఎస్ పార్టీ వక్రీకరించిన దానికి నిరసనగా టిపిసిసి ఆదేశాల మేరకు బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండప్ చరణ్ పటేల్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పీలీసులు వచ్చి అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ సైనికులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, రెక్కల నారాయణరెడ్డి, కొండ రమేష్, మనీష్, బిక్షపతి, పోతిరెడ్డి ఓదెలు, హనుమాన్, ప్రసాద్, నోమేశ్వర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అర్ధనగ్న ప్రదర్శనలో పంచాయతీ కార్మికులు

## 7వ రోజుకు చేరుకున్న పంచాయతీ కార్మికుల సమ్మె



కాటారం, జూలై 12, ప్రభాతవార్త

పంచాయతీ కార్మికుల జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 7వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసించారు. ఎన్నోఏండ్లుగా కాయ కష్టం చేస్తూ ఆకలి దప్పితో శ్రమనో ఒరుస్తూ, చాలీచాలనీ వేతనాలతో ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రభుత్వ విధానాలతో విసిగి వేజారి గత 7రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్నా తమను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కారోబర్లు దోమల శ్రీనివాస్, మెండల మల్లేష్, కొండయ్య, రవి, లక్ష్మీనారాయణ, శశికుమార్, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నిరసన సెగ

## కాటారం కూడలిలో దిష్టిబొమ్మ దగ్ధం

కాటారం, జూలై 12, ప్రభాతవార్త

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటి రామారావు పిలుపు మేరకు బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు కాటారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి రేవంత్ రెడ్డి విద్యుత్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసనతో పాటు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు రాజబాపు, పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, దబ్బేట స్వామి, బొద్దు రాజబాపు, గాలి సదువిల, ఐలి రాజబాపు, మండల లక్ష్మారెడ్డి, ఊర వెంకటేశ్వర రావు, జక్కు శ్రావణ్, దుర్గం శ్యామ్, ముక్తి తిరుపతి, కొండగోర్ల వెంకటస్వామి, రజాకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సెక్స్ వర్కర్లకు, ట్రాన్స్ జెండర్‌లకు చేయూత

## న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి జె.ఉపేందర్ రావు

వరంగల్ జూలై12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి జె.ఉపేందర్ రావు వరంగల్ జిల్లా లోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్క సెక్స్ వర్కర్లకు, ట్రాన్స్ జెండర్ లకు డ్రై రెషన్ ఇప్పించడంలో స్వచ్ఛంద సంస్థలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వప్న మాధురి డి.పి.యం.రుద్రమదేవి మహిళా మండలి, మారి వరంగల్, మారి భూపాలపల్లి, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పై నిరసన తెలిపిన బిఆర్ఎస్

## రైతుల అభివృద్ధి ఓర్వలేక కాంగ్రెస్ అనుచిత వ్యాఖ్యలు: జెడ్పీ చైర్మన్ సుధీర్



భీమదేవరపల్లి జూలై12 ప్రభాతవార్త: రైతుల ఉచిత కరెంటు పై కాంగ్రెస్ అనుచిత వాఖ్యలకు బి ఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్పై నిరసన తెలిపి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్మన్ సుధీర్ మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ అధికారంలో రైతుల అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ రైతు ఆత్మహత్యలు ఉన్నాయని సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు రైతు కుటుంబ క్షేమం రైతు బీమా అనేక సంక్షేమ పథకాలు ద్వారా రైతులను కాంగ్రెస్ పై ఆదుకుంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జిల్లా కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫుద్దీన్ జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మండల సేరేందర్ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ లాజరస్ ఎంపీటీసీలు అప్పని పద్మ భిక్షపతి బొల్లంపల్లి రమేష్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్‌కు పిర్యాదు




వరంగల్ జూలై12 ప్రభాతవార్త: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల అధికారి నిర్ణీత గడువులోపల సమాచారం ఇవ్వలేదని మండల గ్రామానికి చెందిన బానోతు జవహర్ లాల్ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పర్వతగిరి మండల రెవెన్యూ శాఖ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, రైతులకు ఇచ్చిన పట్టా పాసు పుస్తకాలపై సంబంధిత కార్యాలయంలో సమాచార హక్కు చట్ట ప్రకారం 29 04 2023న కోరిన నాలుగు అంశాలతో కూడిన సమాచారం ఇవ్వనందున అప్పిలేట్ అధికారి రాణి పై మండల ఉన్నత అధికారికి అప్పీల్ చేయటం జరిగినదని అయినా కూడా నేటి వరకు కోరిన సమాచారాన్ని ఇవ్వలేదు. తదుపరి కోరిన సమాచారం ఇవ్వలేక పోయిన అధికారులపై చర్య తీసుకోని పూర్తి సమాచారం ఇప్పించగలరని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## గుండు మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

### పూజల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



వరంగల్ జూలై12 ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 40వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల చిన్నారావు అధ్యక్షతన గుండు మైసమ్మ దేవాలయంలో బోడ్రాయి ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుకకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గుడిమల్ల మోహన్, కనుకుంట్ల రవి, కళ్లాణపు వెంకటేశ్వర్లు, మడత రమేష్, రాము, గూడూరు మధు, వెల్దండి సుధాకర్, మేకల లింగమూర్తి, క్యాతం శంకర్, నాయకులు మాచర్ల దీన్ దయాల్, పొడి శెట్టి శ్రీనివాస్, కుసుమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ క్రాస్ రోడ్డు వద్ద రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం



మామునూర్ జూలై12 ప్రభాతవార్త: ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ లోని తిమ్మాపురం క్రాస్ రోడ్ వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతు వ్యవసాయానికి 24 గంటల కరెంటు అవసరం లేదని చేసిన నీచపు ఆలోచన విధానాన్ని నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం హైవే నందు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి దిష్టి, కార్యదర్శులు ఇల్లందుల రవి నోముల హనుమాన్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ షణ్ముఖ రెడ్డి డివిజన్ యూత్ అధ్యక్షులు జన్ను భరత్ డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలు వడ్డేపల్లి విక్టోరియా గ్రామ మహిళా అధ్యక్షురాలు కర్ల కంటి అర్చన ఆయా గ్రామాల అధ్యక్షులు కాబట్టి సారయ్య సుమన్ వరుణ్ మల్లయ్య ఎండి గౌస్ శేఖర్ కుమారస్వామి డివిజన్ నాయకులు క్రాంతి ఎర్ర సాంబయ్య జగపతి దోమ రమేష్ ముత్తారెడ్డి ప్రభాకర్, మాచర్ల కుమారస్వామి అచ్చుకట్ల గోపాల్ కర్ణాటక స్వామి మైదం బాబు టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పై కుట్రకు కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



భీమదేవరపల్లి జూలై12 ప్రభాతవార్త: కాంగ్రెస్ పై కుట్ర చేసిన టిఆర్ఎస్ పార్టీ కి నిరసనగా కెసిఆర్ దిష్టిబొమ్మ కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. బుధవారం ముల్కనూర్ విద్యుత్ సబ్స్టేషన్ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కేతిరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ఉచిత కరెంటు పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను టిఆర్ఎస్ పార్టీ వక్రీకరించి అనుచిత అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను టిఆర్ఎస్ పార్టీ వక్రీకరించి అనుచిత వాక్యాలుగా చిత్రీకరించి విమర్శించడం తగదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతుల్ని ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు మేల చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టెంపల్లి ఐలయ్య మంగ రామచంద్రం పి డీ శెట్టి కనకయ్య ఆదరి రవీందర్ ఉబ్బా శంకర్ కొడకండ్ల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారగోని నరేందర్ ముల్కనూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడికందుల రాజు మాడుగుల చింటూ అఖిల్ ఆదరి రాజేందర్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లను నమోదు చేయాలి

### మండల తాహసిల్దార్ రవీందర్ రెడ్డి



ఎల్కతుర్తి జూలై12 ప్రభాతవార్త: మండల కేంద్రంలో స్థానిక ఎంఆర్ఓ కార్యాలయంలో బిఎల్వోలతో తాసిల్దార్ రవీందర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఓటర్ల కు ఖచ్చితమైన సమాచారం ఉండాలని 2024లో వచ్చే ఎన్నిక లకు అంగన్వాడి టీచర్ల ఓటర్ లిస్ట్ సిద్ధంగా చేసుకోవాలని డబుల్ పేర్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే ఇంటింటి సర్వే చేసి 6ఫామ్ ఇవ్వాలని ఓటర్లలో డుప్లికేట్ లేకుండా చూడాలని బి ఎల్ వోల సమావేశంలో అన్నారు. గ్రామాల్లో మరణించిన వారి పేర్లను తొలగించి కుటుంబంలో ఉన్నవారి పేర్లు ఖచ్చితమైన సమాచారం ఉండాలని 18 ఎండ్లు నిండిన వారికి ఓటరుగా గుర్తించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో అర్ ఐ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ నెహ్రూ వి అర్ ఎ లు బి ఎల్ ఓ లు అంగన్వాడి టీచర్లు పాలుగొన్నరు.

# మాభూమి మాకు ఇప్పించండీ

## మండల తాసిల్దార్ రవీందర్ రెడ్డికి వినతి పత్రం



ఎల్కతుర్తి జూలై12 ప్రభాతవార్త: మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ రవీందర్ రెడ్డికి ఇంద్రనగర్ గ్రామస్తులు మాభూమి మాకే కావాలని 100 మందితో కూడిన సంతకాల వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బొంకూరి భద్రయ్య మాట్లాడుతూ మాదిగ కులస్తులకు సంబంధించిన భూమి 697/బి 1ఎకరాల పదిహేను గుంటలు 705లో 138గుంటలు. ఉన్నప్పటికీ దాదాపు7 ఎకరాల మొత్తం నోముల జయంత్ కుమార్ అతని భార్య అయిన నోముల మాధవి పై దొంగ రిజిస్టర్ చేసినాడని ఆయన అన్నారు వారిపై కలెక్టర్ కు ఆర్డీవో కు పిర్యాదు చెయ్యగా నెడు ఇంద్రనగర్ సంబంధించిన భూమి మాకు ఇప్పించాలని స్థానిక తాసిల్దార్ రవీందర్ రెడ్డికి వినతతి పత్రంతో పాటు కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్ కాపీని కూడా ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యమంలో బొంకూరి భద్రయ్య తో పాటు కాదారి ఐలయ్య కాదారిరాజారాం అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ఇసుక లారీ బోల్తా

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: 163 జాతీయ రహదారిపై బుధవారం రోహీర్ పెట్రోల్ బంక్ వద్ద వెంకటాపురం నుంచి వస్తున్న ఇసుక లారీ ముందుగా వెళ్తున్న ఇసుక లారీని, ఓవర్ టెక్ చేయబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న రోహీర్ గ్రామానికి వెళ్లే సిసి రోడ్ ప్రక్కన ఉన్న పెద్ద చెట్టును గుద్దుకుని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఏమి కాలేదు. డ్రైవర్ స్వల్ప గాయాలయ్యాయి, లారీ పూర్తిగా ధ్వంసమైయింది.

# రేవంత్‌రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 12 ప్రభాతవార్త :*

రైతులకు మూడుగంటల ఉచిత కరెంటు చాలని అమెరికాలో ఎన్‌ఆర్‌ఐ మీట్ అండ్ గ్రీట్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు రైతులకు సంఘీభావం తెలుపుతూ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని రైతువేదిక వద్ద బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన నిరసన ధర్మ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీశ్రేణులు, రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రైతుబాంధవ్యుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. అందులో భాగంగా రైతులకు 24గంటల ఉచిత కరెంటు అందిస్తుంటే టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 24గంటల కరెంటు



వద్దు కేవలం మూడు గంటల ఉచిత కరెంటు అందిస్తే చాలని అనడం సిగ్గుచేటన్నారు. ఇటీవల కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం రైతు నల్ల చట్టాలను తీసుకవస్తే దేశంలోని రైతులు దానిని వ్యతిరేకంగా పోరాటాలు, దీక్షలు చేడయం వల్ల బీజేపీ ప్రభుత్వం దిగివచ్చి ఆ చట్టాలను వెనిక్కి తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనకకు తీసుకుని రైతులకు బేషరత్‌గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకులకుమార్, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ సింగపురం దయాకర్, గుర్రం రాజు, చల్లా చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## టెండర్ దక్కించుకున్న తీగల శ్రీనివాస్

*లింగాలఘణపురం, జూలై 12 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలంలోని నవాబుపేట గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానం ఆవరణంలోని ప్రతిశుక్రవారం జరుగు పశువుల సంతలో పశువులను లారీలలో డీసీఎంలలో టాటా ఏసీ ఆటోలలో ఎక్కించుకుని వెళ్లడానికి లారీల గడ్డ కొరకు సీల్ టెండర్ కం వేలంపాట నిర్వహించడం గతసంవత్సరం ఈ యొక్క టెండర్‌కు రూ.16.62లక్షల పాట రాగా ఈసంవత్సరం ఈ టెండర్‌ను రూ.రూ.9.25లక్షలకు నవాబుపేటకు చెందిన తీగల శ్రీనివాస్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూడిద జయరాజేశ్వర్, ఎంపీటీసీ తీగల సిద్దిగౌడ్, ఈవో లక్ష్మి ప్రసన్న, సూపర్‌వైజింగ్ ఆఫీసర్ సి.వంశీ, సీనియర్ అసిస్టెంట్ కుర్రెముల మోహన్, రవితేజ, వసంత, సరోజన, రమేష్, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*పాలకుర్తి, జూలై 12 ప్రభాతవార్త :*



పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టి బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడం తగదన్నారు. నాడు రైతులకు విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. నాడు రైతులకు విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ పాలనలో రైతులకు విద్యుత్ సక్రమంగా పంపిణీ చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పి.నవీన్, ఎంపీపీ నల్లానాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, దండెబోయిన నాగమల్లు, వి.యాకంతరావు, దేవానాయక్, భాస్కర్‌రెడ్డి, శంకరయ్య, రవి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## రమణారెడ్డిని పరామర్శించిన నాగపురి కిరణ్‌కుమార్

*బచ్చన్నపేట, జూలై 12ప్రభాతవార్త :*

జనగామ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి మాతృమూర్తి ఇర్రి రాములమ్మ ఇటీవలే మరణించగా వారి స్వగ్రామమైన బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రమణారెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ పరామర్శించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తాతిరెడ్డి భవాని, శశిధర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్, నాగేష్, మామిడాల పర్శరాములు, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం..

*జనగామ టౌన్, జూలై 12 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని హన్మకొండ రోడ్‌లోని సబ్‌స్టేషన్ వద్ద టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను అధికార పార్టీ నాయకులు రైతులను తప్పుదోవ పట్టించే విధగా చేస్తున్న దానికి నిరసనగా బుధవారం యూత్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షులు మోటె ఎనివాస్, లీగల్‌సెల్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, పట్టణ ఒకటవ వార్డుకౌన్సిలర్ రామగల్ల అరుణ విజయ్‌కుమార్, మండల సీనిర్ నాయకులు దాసరి శేఖర్ మాట్లాడారు. కొమ్ముురాజుల పరుశరాములు, పట్టూరి శ్రీనివాస్, విజయలక్ష్మి, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, పిక్క బీరప్ప, బోరెల్లి సిద్దులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నీచపు బుద్ది మరోసారి బయటపడింది

*బచ్చన్నపేట, జూలై 12 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ రద్దుచేయాలని కాంగ్రెస్‌పార్టీ దుర్మార్గపు ఆలోచన చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి రైతుబంధు మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వ్యవసాయానికి 24గంటల ఉచిత విదునయత్ అవసరం లేదంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా మండలకేంద్రంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న 24గంటల ఉచిత విద్యుత్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకటరెడ్డి, వేముల బాలరాజు, సిద్దిరామిరెడ్డి, కృష్ణంరాజు, ఫిరోజ్, మహేందర్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, ఈదులకంటిప్రతాప్‌రెడ్డి, గంధమల్ల నరేందర్, షబ్బీర్, జంగిటి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ సుగుణాకర్‌రాజును మెడికల్ సూపరింటెండెంట్ బాధ్యతలనుంచి తొలగించాలి

*జనగామ, జూలై 12 ప్రభాతవార్త :*

డాక్టర్ సుగుణాకర్‌రాజును మెడికల్ సూపరింటెండెంట్ బాధ్యతల నుంచి తొలగించాలని బీఎస్పీ బహుజన సమాజ్‌పార్టీ జిల్లా ఇన్‌చార్జి నీర్మాల రత్నం డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్‌పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి జేరుపోతుల కుమార్ అధ్యతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి నీర్మాల రత్నం హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రధాన ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజును మెడికల్ సూపరింటెండెంట్ బాధ్యతలనుంచి తొలగించి జనగామ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి ఒకరిని అలాగే ఎంసీహెచ్ ఆస్పత్రికి మరొకరిని మెడిల్ సూపరింటెండెంట్‌లను నియమించాలని బీఎస్పీ జనగామ జిల్లా ఇన్‌చార్జి నీర్మాల రత్నం ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. డాక్టర్ సుగుణాకర్‌రాజును మెడికల్ రిజిష్టర్ నుంచి



తొలగించిని తరువాత అతను వైద్యవృత్తి చేయకూడదని మరి అతను ఇప్పుడు డాక్టర్‌గా అర్హత లేదని ఇతనికి ప్రభుత్వం జీతం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వైద్యశాఖ మంత్రి హరీష్‌రావు కలుగచేసుకుని మీ పక్షపాత ధోరణి విడనాడి డాక్టర్ సుగుణాకర్‌రాజును మెడికల్ కౌన్సిల్ ఆదేశాలు అమలుచేస్తు విధులనుంచి తొలగించి ఆ అయోమయాన్ని తొలగించాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బస్వగల్ల సిద్దయ్య, మడిపడిగ చంద్రశేఖర్, సోమారపు ఉపేందర్, ఇరుగు మహేందర్, జిలకర రవికుమార్, మామిడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

<u>రఘునాథపల్లి, జూలై 12 ప్రభాతవార్త :</u>
సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెలేన డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని కంచనపల్లి రోడ్డుపక్కన దొడ్డుగుట్ట సమీపంలో నిర్మించిన గోదాంకు రూ.37లక్షల ప్రహరీగోడ, రూ.40లక్షల సీసీరోడుప్డ నిర్మాణం పనులకు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగంతో కలిసి ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా గోదాం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రైతులను రాజులుగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 24గంటల విద్యుత్ రైతుబంధు రైతుబీమా గిట్టుబాటు ధర అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు.



పిట్టలగూడెంలోని రైతు వేదిక వద్ద టీపీసీసీ అధ్యక్షులు దేవతిరెడ్డి ఇటీవల రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ సరఫరాపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ ముసిపట్ల విజయ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యులు బొల్లం అజయ్ మండల అధ్యక్షులు వారాల రమేష్, కార్యదర్శి ముసిపట్ల అశోక్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్లకుమార్, మండల అధ్యక్షులు దుబ్బాక హరీష్, ఎంపీటీసీ కేమిడి రమ్యారాజు, మండల మాజీ అధ్యక్షురాలు మడ్డపల్లి సునీత, కుర్ర కమలాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

<u>కొడకండ్ల, జూలై 12 ప్రభాతవార్త :</u>



మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు భారసా మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలోని అమరవీరుల స్థూపం చౌరస్తా లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల విజయమ్మ, జిల్లా రైతుసంఘం నాయకులు డి.వెంకటేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.అమరేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఎండి. నసీర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మండల యూత్ అధ్యక్షులు దేశగాని సతీష్‌గౌడ్, మండల గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, రైతులు మండల యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జీపీ కార్మికసంఘాల సమ్మె

<u>చిల్పూర్, జూలై 12 ప్రభాతవార్త :</u>



మండలంలోని చిల్పూర్‌లో బుధవారం జీపీ ఉద్యోగ కార్మిసంఘాల జేఏసీ ఆధ్వర్యంలోని మండలంలోని జీపీసిబ్బంది అందరు తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నిర్వహించే అనగా సమ్మె కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన బుధవారం జీపీ సిబ్బంది, కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఇదేవిధంగా వంటావార్పు కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సారయ్య, రాజేష్, హరిలాల్, శ్రీను, వెంకట్రాజ్యం, సుమన్ రాజు, రేణుక, స్వర్ణ, రాధిక రజని, బాబు, అరవింద్, వెంకటలక్ష్మీ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## బీటీపీఎస్‌లో ఎస్‌పీఎఫ్ హాస్టల్ భవన్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :</u>
మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ బీటీపీఎస్ నందు నూతనంగా నిర్మించిన ఎస్‌పీఎఫ్ భవనంను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం ప్రారంభించారు. తొలుత బీటీపీఎస్ సీఈ బిచ్చన్న ఆధ్వర్యంలో అధికారులు ప్రభుత్వ విప్ రేగాకు ఘన స్వాగతం పలికారు.

## కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

<u>కొడకండ్ల, జూలై 12 ప్రభాతవార్త :</u>



పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి హనుమాన్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం సబ్‌స్టే వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ధరావత్ సురేష్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్ల ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, బీసీసెల్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు వలబోజు రమేష్, ధర్మారపు భిక్షపతి, మండల కారనయదర్శి ఐతరాజు, వీరదాసు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్‌యాదవ్, వంశీకృష్ణ, బత్తుల వెంకన్న, దేశగాని హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా బోగస్

**-పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం**

**-మణుగూరులో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం**

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :</u>
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అనేది బోగస్ అని, రైతులకు త్రీఫేస్ విద్యుత్ రాష్ట్రంలో ఎక్కడా ఇస్తున్నారో నిరూపించాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమణుగూరు పట్టణంలోని కేవీ 33/11 సబ్ స్టేషన్ వద్ద టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కేసీఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సంస్థలను సుమారు రూ.60 కోట్ల అప్పుల్లో ముంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనర్హత వేటుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే సత్యగ్రహ దీక్షను నీరుగార్చేందుకు గాను బీజేపీ పార్టీతో కలిసి రాజకీయ కుట్రలో భాగంగా బీఆర్ఎస్ ఉచిత విద్యుత్ అంశం తెరపైకి తెచ్చిందన్నారు. సింగిల్ ఫేస్ విద్యుత్ మాత్రమే ఇస్తుందని, రైతులకు కావాల్సింది త్రీ ఫేస్ విద్యత్ అవసరం అన్నారు. నాడు రైతులకు తొమ్మిది గంటలు విద్యుత్ అందించిన ఘనత, సబ్సీడీపై వ్యవసాయ పనిముట్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాటిబోయిన నాగేశ్వరరావు, గాదెకేశవ్‌రెడ్డి, బట్ట విజయ్‌గాంధీ, పీరినాకి నవీన్, బిక్షమయ్య, అవుల సర్వేశ్వర్‌రావు, కేవీ రావు, పుచ్చకాయల శంకర్, కనకయ్య, బాజీ, ఎంకేఎం రాజు, సుబ్బారెడ్డి, పి.రాజు, రాములు, సాంబశివరావు, రాము, వేణు, సౌజన్య, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

<u>బచ్చన్నపేట, జూలై 12 ప్రభాతవార్త :</u>



మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, టీఆర్ఎస్ రెండూ ఒకటేనని, మరొకసారి అర్థమైందని రాహుల్గఆంధీ మీద ఎంపీ అనర్హత వేటు విషయంలో ఏఐసీసీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, జిల్లా ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మండల ప్రచార కార్యదర్శి జంగిలి స్వామి, మండల కోశాధికారి దేవరకొండ రమేష్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ కరుణాకరెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బొమ్మల వేణు వందన, దాచెపల్లి రాజయ్య, రమేస్, అవదూత శ్రీనివాస్, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, రాంరెడ్డి, రాము, ప్రవీణ్, ఎల్లారెడ్డి, నరేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్ సురేష్‌కుమార్

<u>స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 12 ప్రభాతవార్త :</u>



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా డివిజన్‌పరిదిలోని ఇందిరానగర్‌లో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ అడవులు ఉంటేనే సకాలంలో వర్షాలు కురిసే పంటలు పండుతాయని తెలిపారు. చెట్లు మనం విడిచిన విషవాయువును పీల్చుకుని మనకు ప్రాణవాయువును అందిస్తాయని పేర్కొన్నారు. కనుక మొక్కలను కంటికి రెప్పలా కాపాడుతూ వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వార్డుసభ్యుడు శోభన్‌బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య, వాచర్లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

<u>రఘునాథపల్లి, జూలై 12 ప్రభాతవార్త :</u>
నేడు (గురువారం) రఘునాథపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు అంతరాయం ఉంటుందని ఏఈ రాహుల్ ఒక ప్రకటన తెలిపారు. నెలవారి మెయింటెన్స్‌లో భాగంగా మండల పరిధిలోని రఘునాథపల్లి కోమల్ల కంచనపల్లి మండల గూడెం, నిడిగొండ, ఖిలాషాపురం, అశ్వరావుపల్లి, గబ్బెట, కుందారం, వనపర్తి సబ్‌సేటషన్ పరిధిలోని ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సబ్‌స్టేషన్ ముందు సీఎం దిష్టిబొమ్మ దహనం

*భూపాలపల్లి, జూలై12, ప్రభాతవార్త*

టీపీసీసీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విద్యుత్ డీఈ కార్యాలయం ముందు భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ మెంబర్, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ సత్యాగ్రహ దీక్ష నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు బిఆర్ఎస్ అనవసర రాద్దాంతం చేస్తుందని, రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రేస్ పార్టీదని అన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కనీసం 12 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వటం లేదని ఆరోపించారు. 9 ఏళ్ల పాలనలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనుడు సీఎం కేసిఆర్ అని ఎద్దేవా చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రేస్ పార్టీకి దక్కుతుందని, రైతులకు ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేసి ఇందిర జలప్రభ ద్వారా బోర్లు వేయించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, జిల్లా, మండల నాయకులు జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, బి మదుకర్‌రెడ్డి, అంబాల శ్రీనివాస్, రాములు, కుదుదుల శంకర్, తోట రంజిత్, కర్ణాకర్, దాట్ల శ్రీనివాస్, ఉడుత మహేందర్, మందల రాజిరెడ్డి, రజనీకాంత్, వెంకీయాదవ్, కిషోర్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 16న ప్రజా చైతన్య సమావేశం

*భూపాలపల్లి, జూలై12, ప్రభాతవార్త*

ఆల్కహాలిక్ ఎనానిమస్ ప్రజా సమాచార సదస్సు ఈనెల 16న పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించటం జరుగుతుందని నిర్వాహకులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మద్యపానం సమస్య ఉన్న వారు, త్రాగుడు వలన కుటుంబ జీవితం అస్తవ్యస్తం అయిన కుటుంబాలకు ఈ సదస్సులో అవగాహన కల్పించటం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు హాజరు కావాలని ఆల్కహాలిక్ ఎనానిమిక్ భూపాలపల్లి గ్రూప్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

*భూపాలపల్లి, జూలై12, ప్రభాతవార్త*



కార్పోరేట్, ప్రవేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొతుకు ప్రవీణ్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చేపట్టిన బంద్ విజయవంతం చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై నిరసనగా, ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, సాయిక్రిష్ణ, రమేష్‌చారి, పవన్, జుబేర్, వెంకటేష్, లావణ్య, స్వప్న, సుమలత, స్వరూప, చందన తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలి

*భూపాలపల్లి, జూలై12, ప్రభాతవార్త*

జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశంకు ధరఖాస్తు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్నాయని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మామునూరులో విద్యాలయం ఉందన్నారు. ఈ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశం కోసం ప్రకటన జారీ చేయటం జరిగిందని, ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న 01.05.2012 నుండి 31.07.2014 వరకు తేదీలలో పుట్టిన బాలబాలికలు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో ఆగస్టు 10 లోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మూడవ రోజుకు చేరిన దీక్షలు

*భూపాలపల్లిరూరల్, జూలై12, ప్రభాతవార్త*

వంట కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు. తెలంగాణ మద్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ఫిబ్రవరి 2022లో వంట కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటన చేయటం జరిగిందని, వారికి ఇప్పటి వరకు అట్టి వేతనాలు చెల్లించటం లేదని అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరిమి సుగుణ, వేముల శ్రీకాంత్, మెరుగు రమేష్, కడారి భవాని, భాగ్య, పద్మ, బానుమతి, సుగునమ్మ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*భూపాలపల్లి, జూలై12, ప్రభాతవార్త*

తెలంగాణ రైతులకు 24 గంటల విద్యుత్ వద్దు 3 గంటల విద్యుత్ చాలు అని రైతు వ్యతిరేక మాటలు ప్రకటించిన రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నూనే రాజు, మేకల రజితమల్లేష్, పిల్లలమర్రి నారాయణ, పానుగంటి హారికశ్రీనివాస్, మంగలపల్లి తిరుపతి, పైడిపల్లి రమేష్, బుర్ర రాజు, క్యాతరాజు సాంబమూర్తి, కరీం, పులివేణు, బెడ్డల పోచయ్య, కట్ల పూర్ణచందర్, పెరుమాండ్ల తిరుపతి, బుర్ర సదానందం, దేవర ముత్తు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం

### రైతులను మోసం చేస్తున్న బీఆర్ఎస్



*కరకగూడెం,ప్రభాతవార్త:*

24 గంటలు ఉచిత విద్యుత్ పేరుతో రైతులను బీఆర్ఎస్ మోసం చేస్తుందని కరకగూడెం కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు.బుధవారం టిపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు డీసీసీ అద్యక్షులు,భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పిలుపు మేరకు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బీఆర్ఎస్‌పార్టీ చేసిన దుష్ప్రచారాన్ని కండిస్తూ మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కరకగూడెం విద్యుత్ కేంద్రం వద్ద కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి,నిరసన వ్యక్తం చేశారు. బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, అనంతారం ఉపసర్పంచ్ సత్యనారాయణ,నాగబండి వెంకటేశ్వర్లు,చందా వెంకటరత్తమ్మ, యర్రా సురేష్,కోరగట్ల విశ్వనాధం పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు వైద్య సౌకర్యం మెరుగుపరచాలి

*భూపాలపల్లి, జూలై12, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని ఓసీపీ కార్మికులతో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఉన్న వైద్య పరీక్ష పరికరాలు సరిగా పనిచేయటం లేదని, ఎంఆర్ఐ, సిటి స్కాన్‌తో పాటు ఇతర పరికరాలు పనిచేయటం లేదని, దీంతో పరీక్షలు సరిగా రానందున కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి ఆసుపత్రులలో పూర్తి స్థాయి వైద్యులు లేనందున కాంట్రాక్ట్ వైద్యులను నియమించినందున కార్మిక కుటుంబాలకు సరియైన వైద్యం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ అన్‌ఫిట్ విషయంలో రాజకీయ జోక్యం పెరిగిందని, అధికారులు కార్మికుల వైద్య విషయంలో మాత్రం శ్రద్ధ కనబరచటం లేదని ఆరోపించారు. సింగరేణి ఆసుపత్రుతలలో వైద్యం అందక కార్పోరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, ఈ క్రమంలో కంపనీ సొమ్ము కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయని అన్నారు. కోట్లాది రూపాయల లాభాలను గడిస్తున్న సింగరేణి కంపనీ కార్మికుల వైద్యం విషయంలో ఎందుకు శ్రద్ధ తీసుకోవటం లేదని ప్రశ్నించారు. గత ఏడాది లాభాల్లో వాటా తేదీని ప్రకటించి కార్మికులకు సత్వరమే అందజేయాలని, 11వ వేతన ఒప్పంద ఏరియర్స్ చెల్లించాలని నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య పాల్గొన్నారు.



## సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



గార్ల, జులై12 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పినిరెడ్డి గూడెం పంచాయితీ పినిరెడ్డి గూడెం గ్రామంలో నూతన అంతర్గత సిసిరోడ్డు నిర్మాణానికి బుధవారం జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, సర్పంచ్ నూనావత్ జ్యోతినర్సింహనాయక్, లతో కలిసి శంఖుస్థాపన చేశారు. గ్రామస్తుల రాకపోకల కోసం పదికాలాల పాటు ఉండేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చింత ఎల్లయ్య, ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి రామారావు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బుడిగ మురళి, నూనావత్ నర్సింహనాయక్, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, తదితరులున్నారు.

## బిఆర్ఎస్ అసత్యప్రచారాన్ని మానుకోవాలి



గార్ల, జులై12 (ప్రభాతవార్త): కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వాక్యలను వక్రీకరించి అసత్య ప్రచారం చేయడం బిఆర్ఎస్ పార్టీ మానుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, గుండా వెంకటరెడ్డి, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి రాష్ట్రంలో ప్రజలు తగినగుణపాఠం చెప్పనున్నారన్నారు. ఈకార్యక్రమంలో శంషాద్‌బేగం, ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, బాపనపల్లి సునందర్, దీకొందరాము, కోలాకుమార్‌గౌడ్, పోలంపల్లి భిక్షపతి, ఎర్రగడ్డ శ్రీనివాస్, నానిగౌడ్, మాళోత్ రామారావు, రాహుల్‌నాయక్, మోహన్‌నాయక్, అనిల్, శ్రీనివాస్‌గౌడ్, తాళ్ళూరి శ్రీనివాస్, జిగటరమణ, ఎల్లంకి సాయికుమార్, మీరపటాన్, రవినాయక్, తదితరులున్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

గార్ల, జులై12 (ప్రభాతవార్త): ప్రవేటు కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల, కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు బుదవారం వామపక్ష విద్యార్ధి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థ బంద్ విజయవంతమని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగంలోకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి సూర్యప్రకాష్, పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ తెలిపారు. మండల కేంద్రంలో తరగతులు బహిష్కరించి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనపథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని, విద్యాసంస్థలలోనే పుస్తకాలను అమ్ముకుంటు విద్యావ్యాపారంగా మార్చుతున్నారని, తక్షణమే ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ముఖేష్, ఉదయ్, భూక్య రాజేష్, ఖన్నా, వినయ్, పృధ్వి, కిరణ్, తదితరులున్నారు.

### సాంకేతిక ప్రమాణాలు అవలంభించి అధికదిగుబడి సాధించాలి

గార్ల, జులై12 (ప్రభాతవార్త): తక్కువ పెట్టుబడితో విత్తనాలు నేరుగా వెదజల్లే శాస్త్రసాంకేతికత ప్రమాణాలు అవలంభించి అధికదిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో వరినాటుకు బదులుగా వెదజల్లే పద్ధతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నారుపోసి నారుమడి పెంచాల్సిన అవసరం ఉండదని, నాటుకూలీలు అవసరం ఉండదని దీంతో ఎకరాకు 6నుంచి 7వేలు ఖర్చును ఆదాచేయవచ్చని పెర్కొన్నారు. ఎకరాకు 10కేజీల విత్తనాలు సరిపోతాయని, వీటిని నీళ్ళల్లో నానబెట్టి పొలాన్ని దమ్ముచేసి నేరుగా చల్లుకోవాలన్నారు. విత్తనాలు వెదజల్లిన 20రోజులలోపు 1లీ. పెండిమెథనాలిన్ కలుపు మందును పిచికారి చేయాలని, 20రోజుల తర్వాత బ్రెయాఫమోన్ 20శాతం, ఇథోసల్ఫ్యురిక్ 10శాతంతో కలిపి, కౌన్సిల్‌యాక్టీవ్ మందును80గ్రా.లు, లేదాపెనాక్సులామ్, సైహలోఫాప్ బ్యుటైల్ కలువుమందు వివాయ 800మి.లీ ఎకరాకు పిచికారి చేసి కలుపును నివారించుకోవచ్చని, వ్యవసాయ అధికారుల సలహాలతో ఈవిధానాన్ని అవలంభించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విస్తరణ అధికారులు కిరణ్ రైతులు, తదితరులున్నారు.

### ఉచిత బస్‌పాసులను సద్వినియోగం చేసుకోవాలి



మరిపెడ, జులై12, (ప్రభాతవార్త): దివ్యాంగుల ఉచిత బస్‌పాస్ మేళను సద్వినియోగం చేసుకోవాలని టిఎస్‌ఆర్టీసి బస్‌పాస్‌ల ఇంచార్జ్ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఉచిత బస్‌పాస్ మేళను ప్రారంభించారు. అర్హులైన దివ్యాంగులు ఒక సంవత్సర కాలపరిమితితో కూడిన ఉచిత బస్‌పాస్‌ల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదరం సర్టిఫికెట్ జిరాక్స్, అంగవైకల్య పాస్‌ఫోటో, ఆధార్‌జిరాక్స్ తీసుకరావాలన్నారు. బస్‌పాస్‌లు తీసుకున్నవారు పల్లెవెలుగు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, లగ్జరీ బస్సుల్లో 50శాతం రాయితీతోప్రయాణం చేయవచ్చన్నారు. ఆయన వెంట సిబ్బంది రాములు తదితరులు ఉన్నారు.

## విద్యాసంస్థల బంద్ సంపూర్ణం



మహబూబాబాద్, జులై12, (ప్రభాతవార్త): జిల్లాకేంద్రంలో ఐక్యవిద్యార్ధి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా జరిగిందని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొనగిరి మధు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్నిపాఠశాలలు బంద్‌ను పాటించాయన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. హాస్టల్ విద్యార్ధులకు సరిపడా వెంటిలేషన్ గదుల సౌకర్యం కల్పించాలన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు ఉన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి



మహబూబాబాద్, జులై12, (ప్రభాతవార్త): జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్లస్థలాలు ఇవ్వాలని జర్నలిస్టు కోరారు. బుధవారంవినతిపత్రాన్ని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుకు అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఇండ్లస్థలాల పంపిణీ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి జర్నలిస్టులకు తప్పనిసరిగా ఇండ్లస్థలాలు అందజేసే విధంగా కృషిచేస్తానన్నారు. దీంతో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మద్దినేని గుట్టయ్య, పవన్, గోపి, మహేష్, మనోహర్, రమేష్, శ్రీను, సీతారాం, వెంకన్న, శ్రీహరి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### జీపి కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం

గార్ల, జులై12 (ప్రభాతవార్త): గ్రామపంచాయితీ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జీపి కార్మికులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ సంఘీభావం తెలిపింది. పార్టిమండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, గుండావెంకటరెడ్డి, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ మాట్లాడుతు కార్మికుల వేతనాలను 19500రూ.లకు పెంచి ఆరోగ్యభీమా, మహిళలకు ప్రసూతి సెలవులు, పండుగ సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో శంషాద్‌బేగం, ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, బాపనపల్లి సుందర్, దీకొందరాము, కోలకుమార్, పోలంపల్లి భిక్షపతి, ఎల్లంకి సాయికుమార్, తోడేటి శ్రీనివాస్, మాళోత్ రామారావు, నానిగౌడ్, తాళ్ళూరి శ్రీనివాస్, రాహుల్‌నాయక్, అనిల్‌నాయక్, మోహన్‌నాయక్, ఎర్రగడ్డ శ్రీనివాస్, జిగట రమణ, తదితరులున్నారు.

### ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాక్యలు మానుకోవాలి

గార్ల, జులై12 (ప్రభాతవార్త): రాష్ట్ర రైతులకు 24గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తు కెసిఆర్ రైతులకు అండగా నిలుస్తుండగా 24గంటల విద్యుత్ అవసరంలేదని 3గంటలు సరిపోతుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాక్యలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఖండించింది. రేవంత్‌రెడ్డి వ్యాక్యలను నిరసిస్తు మండల కేంద్రంలోని, శేరిపురంలోని రైతువేదిక,ల వద్ద ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్దంచేశారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కనీస వేతనాలు అమలు చేయాలి



మహబూబాబాద్,జులై12, (ప్రభాతవార్త): మధ్యాహ్న భోజన కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు కోరారు. సిఐటియు అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజనపథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మూడురోజుల టోకెన్‌సమ్మె సందర్భంగా బుధవారం స్థానిక ఎంఈవో కార్యాలయంనుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేముల రుజన్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. 2022మార్చి15న అసెంబ్లీసాక్షిగా మధ్యాహ్నభోజన కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని అవి ఇంతవరకు అమలుకునోచుకోలేదని విమర్శించారు. నూతనంగా ప్రకటించినమెనూ కు బడ్జెట్ కేటాయించాలని లేదా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు నేరుగా ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రమాధభీమా సౌకర్యం కల్పించాలని లేనియెడల రాబోయే రోజుల్లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఎవో వెంకటరమణకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ధనలక్ష్మి,సుజాత, యాకమ్మ, రాధిక, సరిత, మమత, ఉపేంద్ర, సరిత, సరోజ, శ్రీనివాస్, వెంకన్న, మల్లయ్య, మల్లేష్,సుగుణమ్మ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిజస్వరూపం తేటతెల్లమైంది



మరిపెడ, జులై12, (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం తేటతెల్లమైందని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. బుధవారం మున్సిపాలిటికేంద్రంలోని ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై ఉచిత విద్యుత్‌పై టిపిసిసి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజు చేసేందుకు రైతుబంధు,రైతుభీమా, 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ నుండి వలసవచ్చిన రేవంత్‌రెడ్డికి పార్టీ పెత్తనం చేస్తే పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ ప్రజాపాలన కలిగిన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినందన తెలంగాణ ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పిసిసి పదవి నుండి రేవంత్‌రెడ్డిని తక్షణమే తొలగించిన పక్షంలో కాంగ్రెస్‌పార్టీకి మనుగడ కష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిగుగులోతు అరుణారాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, చైర్‌పర్సన్ సిందూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్‌ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి, వెంకన్న, నాగేశ్వర్‌రావు, మక్బుద్, శ్రీనివాస్, కిషన్, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

### నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, జులై12, (ప్రభాతవార్త): జవహర్ నవోదయ విద్యాలయం మామునూరు వరంగల్ జిల్లాలో 6వ తరగతిలో ప్రవేశానికి మహబూబాబాద్ జిల్లాపరిధిలో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు బుధవార పెర్కొన్నాడు. విద్యార్థులు 01-05-2021 నుండి 31-07-2014 మధ్య జన్మించి ఉండాలని, ఆగస్టు 10లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత గల విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.నవోదయ.గౌవ్.ఇన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం : కాంగ్రెస్

నెల్లికుదురు, జూలై 12, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగానికి నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయాంలోనే ఉచిత విద్యుత్‌ను రైతులకు అందచేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.కానీ నేడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల నుండి వడ్లను కొనుగోలు చేస్తూ,40కేజీల భస్తాకు 7నుండి10 కేజీలు కటింగ్ చేస్తున్న దిక్కుమాలిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తానా సభలో రైతుల మేలుకోసం మాట్లాడిన మాటలను వక్రీకరించి కాంగ్రెస్ పార్టీని బదునాం చేయాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఉచిత విద్యుత్, పంటలకు గిట్టుబాటు ధర,పంటలకు పెట్టుబడి, ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ వంటి పథకాలను ప్రభుత్వం తీసుకొస్తుందని,రైతులు కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎడెల్లి యాదవరెడ్డి,మండల అధికార ప్రతినిధి మౌనేందర్,తూళ్ళ ప్రణయ్,వరిపెల్లి పూర్ణచందర్, సలుగు పూర్ణచందర్, కిషన్‌నాయక్, ఎచ్ మల్లేష్,బత్తిని మల్లయ్య,చట్ల యాకయ్య, బరిగెల సమ్మయ్య, కొరెంల్లి, నర్సయ్యలతోపాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో :** ఓటమి భయంతోనే టిపిపిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను అధికార పార్టీ నాయకులు తప్పుతోడ పట్టిస్తున్నారని నిరసనగా మండల కాంగ్రెస్



ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేఖ నినాధాలు చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్ మాట్లాడుతూ.... టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విదేశి పర్యటనలో బాగంగా తానా సభలో పాల్గొని మాట్లాడుతూ....రైతులకు విద్యుత్ ఇవ్వొద్దని ఎక్కడ అనలేదని,కావాలని ప్రభుత్వం ఓటమి భయంతోనే తప్పుడు ప్రచారం చేస్తు పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు.9 ఏండ్లలో విద్యుత్ సంస్థలను 60వేల కోట్ల అప్పుల్లో ముంచింది కాక,తన అవినీతిని పడకుండా నాటకాలు ఆడుతున్న నాయకులు కేసిఆర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేసిఆర్ నాటకాలకు బుద్దిచెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అలువాల శ్రీనివాస్, ఎరనాగి రమేష్,వెంకన్న గౌడ్, యాకన్న, పొన్నం రమేష్, ఎండి మున్వర్,రాజులతోపాటు పలువురు పాల్గొన్నారు.

**తొర్రూరులో :** దేశంలోనే మొట్టమొదటిసారిగ రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘణత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పనిచేస్తుందని టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాహుల్‌గాంధీ మీద అనర్హతవేటుకి నిరసనగా కాంగ్రెస్ కమిటి పిలుపుమేరకు కాంగ్రెస్ తొర్రూరు మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు చెవిటి సధాకర్,సోమరాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు నిరసన తెలిపి అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మీద అనర్హతవేటుకి నిరసనగా కాంగ్రెస్ అదిష్టానం సంకల్పదీక్షకు పిలుపునిస్తే బిజేపి,బిఆర్ఎస్‌లు కలిసి రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తూ రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నాయని తెలిపారు.అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్లో తప్పులేదని అన్నారు.రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయకుండా మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వమే నిజమైన రైతువ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు.రైతులకు వ్యవసాయ పనిముట్ల సబ్సిడీలు ఇయ్యకుండ,అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి మరోసారి బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని,రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి,తూనం శ్రావణ్‌కుమార్,బిక్షం గౌడ్,బొలగాని శ్రీనివాస్,రాజు,పెద్ది ప్రవీణ్, క్రాంతి, యాకన్న, రవి,షరీఫ్, మురళీ, యాకయ్య,చింటు,శ్రీను,వీరన్న,వెంకన్న,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో :** దేశంలోనే మొట్టమొదటి సారిగా రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు. బుధవారం పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మాజీ మండల అధ్యక్షులు అశోక్, జిల్లా నాయకులు బాబురావు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, సతీష్,శివాజీ, మల్లేషం, దేవులపల్లి వెంకన్న, భైరు శ్రీనివాస్, రాజేష్,ఇస్లావత్ చందుతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఫోటో వర్కుషాపును సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు, జూలై 12, (ప్రభాతవార్త)



ఫోటోలను చిత్రించడంలో ఆదునిక నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఫోటో వర్కుషాపు ఎంతో ఉపయోగపడుతుందని, ఆసక్తి కలిగిన ప్రతి ఫోటోగ్రాఫర్ ఫోటో వర్కుషాపును సద్వినియోగం చేసుకోవాలని ఫోటో గ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కదారి వెంకట రమణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో మానుకోట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న మహబాద్ నిహార్గి గార్డెన్‌లో నిర్వహించే కెనాన్ ఫోటోగ్రఫీ వర్కుషాపు పోస్టర్ ఆవిష్కరణకు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మారి వెంకన్న,చారీ ముఖ్య అతిధులుగా హజరై పలువురు ఫోటోగ్రాఫర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షులు వేముల శ్రీనివాస్,దుబ్బాకుల వీరన్న, మండల కోశాధికారి సింగరం నాగేంద్రప్రసాద్,ఉపాధ్యక్షులు శ్రీకాంత్,అండెం శ్రీధర్, వల్లపు నరేష్, నగేష్,నరసింహా,విశ్వనాథ్,అంజి,యాకుబ్,ప్రశాంత్,మానుకోట మండల అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గి చెన్నయ్యలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు రైతులే గుణపాఠం చెప్తారు

సంగెం, జూలై 12, (ప్రభాతవార్త)



రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారని స్థానిక జడ్పిటీసి సుధర్శన రెడ్డి అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అమెరికాలోని తానా సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 24గంటల విద్యుత్ ఇస్తున్న ఉచిత విద్యుత్ హామీ నిర్వీర్యం అయ్యిందని చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నరసనూటి సారంగపాణి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి,రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మదగ్ధం చేశారు.అనంతరం జడ్పిటీసి మాట్లాడుతూ....తెలంగాణ సిఎం కేసిఆర్ ఇస్తున్న 24గంటల విద్యుత్ ఉచిత విద్యుత్ అనేది రేవంత్‌రెడ్డికి కన్పించడం లేదా,రేవంత్‌రెడ్డి అసలు అమెరిక దేశస్తుడా, తెలంగాణ పిసిసి అని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి పిచ్చిపిచ్చి మాటలు మానుకోవాలని,రైతులు త్వరలోనే గుణపాఠం చెప్పె సమయం వస్తుందని ఘాటైన విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బుక్క మల్లయ్య,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గుండెటి బాబు,జిల్లా ఎంపిటీసి ఫోరం ప్రధాన కార్యదర్శి రంగరాజు నర్సింహస్వామి,ఎంపిటీసి మల్లయ్య,మాజీ ఎంపిటీసి వీరాచారీ,సదానందం గౌడ్, సర్పంచ్‌లు గోపాల్, జయశ్రీ దిలిప్‌రావు,ఉప సర్పంచ్ రఘు,డైరెక్టర్ బాస్కర్‌రావు, నాయకులు సమ్మయ్య,శ్యామ్ సుందర్, శ్రీనివాస్,బక్కయ్య యాదవ్, లక్ష్మన్‌రావు, సదయ్య గౌడ్, మోహన్,రవి,కుమారస్వామితోపాటు వివిద గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటీసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు మరిచిన కేసీఆర్

తొర్రూరు రూరల్, జూలై12, (ప్రభాతవార్త)

రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి భూక్య సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలు సంఘం ఆధ్వర్యంలో బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు పూర్తి అయినా నేటికి పుస్తకాలు కూడా అందించలేదని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు 20వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే భర్తీచేయాలన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే ఫీజునియంత్రన చట్టాన్ని తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, సిద్దు, దిలీప్, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం : బిఆర్ఎస్

నెల్లికుదురు, జూలై 12,(ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతు రాబంధుగా మారాడని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను బుధవారం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్ష,వర్కింగ్ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్‌లు మాట్లాడుతూ...రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అక్కర్లేదని 3గంటలు ఇస్తే చాలని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నమాటలపై నేడు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ అదేశాల మేరకు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్నామన్నారు. నాడు కాంగ్రెస్ ఆయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు పెద్దపీఠ వేస్తు అన్ని విధాలుగా రైతుల సంక్షేమానికి కృషిచేస్తున్న రైతు ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం అన్నారు. మరోసారి ఈలాంటి మాటలు మాట్లాడితే యావత్తు తెలంగాణ రైతాంగం ఊరుకోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు ఆకుల జగ్గయ్య,రైతు బందు మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్,సర్పంచ్,ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్‌గౌడ్,బీముడు,దాసరి ప్రకాష్, చింతకుంట్ల యాకన్న, సురేష్‌రెడ్డి, గజ్జల సాయిలు,పాశం రమేష్, ఎడ్ల మహేష్, కందగట్ల వెంకటేష్, అశ్విన్,ఉపేందర్, క్రాంతి,యాద రాజులతోపాటు పలువురు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో :** ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైనం బైటపడిందని బిఆర్ఎస్ మండల శాక ప్రధాన కార్యదర్శి కుంబం సుధీర్‌రెడ్డి,జిల్లా నాయకులు యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 24గంటల ఉచిత విద్యుత్ కరెంట్ ఇస్తున్న ప్రభుత్వంపై పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను నిరసిస్తూ కెటిఆర్ పిలుపు మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. వెంటనే రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మేరుగు శంకర్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ బొబ్బ సంజీవరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సభ్యులు తోట సురేష్, వివిద గ్రామాల సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు,నాయకులు జొన్నగడ్డ వెంకన్న, పులి చింతల వెంటక్‌రెడ్డి, లక్ష్మన్, సత్తయ్య, లింగ్యానాయక్, వివిద గ్రామాల పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, అల్లిపురం రవీందర్‌రెడ్డి,పటేల్ రామన్న,బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరులో :** రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిరసనగా బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మండల బిఆర్ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా



మండల పార్టీ అధ్యక్షులు వసుమర్తి సీతారాములు,జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రైతులకు ప్రథమ శత్రువు కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ రైతుబంధు,రైతుబీమాతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేసి రాష్ట్రాని సర్వనాశనం చేస్తారని హెచ్చరించారు.రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదనడం రేవంత్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శన మని అగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తమకు వీలున్నప్పుడే కరెంటు వాడుకునే అవకాశం ఇచ్చినందున ఈనాడు రైతులు సంతోషంగా ఉన్నారని ఇది ఓర్చుకోలేని రేవంత్ రెడ్డి 3గంటల కరెంటు సరిపోతుందని మాట్లాడిన మీకు ప్రజాక్షేత్రంలో రైతులు గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్,ఎంపీపీ తూర్పాటి అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య రాష్ట్ర ఈజీఎస్ మెంబర్ లింగాల వెంకట నారాయణ గౌడ్,మండల రైతుబంధు సమితి అధ్యక్షులు హనుమాండ్ల దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,కౌన్సిలర్లు గుగులోతు శంకర్ రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నోరు నొక్కేస్తున్నారు

### మండల సభ నిర్వహణతీరుపై

### కాంగ్రెస్ ధ్వజం

**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త**

మండల సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా కాంగ్రెస్‌పార్టీ ఎంపిటిసిలు, సర్పంచ్‌ల నోరు నొక్కేస్తున్నారని, మండల సభ నిర్వహణ తీరు అభ్యంతరకరంగా ఉంటున్నదని కాంగ్రెస్ ఎంపిటిసి సభ్యులు కత్తి స్వామి, వెం వాసుదేవ రెడ్డి, గూడూరు సర్పంచ్ రమేష్‌నాయక్‌లు ధ్వజమెత్తారు. మండల పరిషత్ కార్యాలయంలో వారు బుధవారం విలేకరులతో మాట్లాడారు. పూర్తిస్థాయిలో అన్ని శాఖలపై సమీక్ష చేయకుండానే ఎంపిపి సుజాత బుధవారం నాటి మండలసభను ముగించారని, మా మాట పట్టించుకోకుండానే సభ నుండి వెళ్లిపోయారని ఆరోపించారు. అధికారపార్టీ ప్రజాప్రతినిధులే వేదికలపై మాట్లాడుతూ అధికారులు సక్రమంగా పని చేయడం లేదని అనడం హాస్యాస్పదమన్నారు. మండలంలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రశ్నించాలని అనుకుంటే సభలో ఉన్న ఎమ్మెల్యే తమకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదన్నారు. గ్రామపంచాయతి కార్మికుల సమ్మెను విరమింపజేసి గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేయకుండా చూడాలని అడుగుదామని ప్రయత్నిస్తే మాకన్నీ తెలుసంటూ దాటవేయడం సరైంది కాదన్నారు. ఎంపిపిని పక్కన పెట్టి ఎమ్మెల్యే ఏనే సభను నడిపిస్తున్నారన్నారు. అధికారులు కూడా అధికారపార్టీ నాయకులకు మాత్రమే అనుకూలంగా పని చేస్తున్నారన్నారు. మన ఊరు- మన బడి పనుల్లో కూడా అధికార పార్టీ వారు రాజకీయం చేస్తున్నారని



ఆరోపించారు. ఇటీవల జారీ చేసిన హక్కు పత్రాలను అటవీ అధికారులు పట్టించుకోకుండా ట్రెంచులు కొడుతున్న తీరుపై ప్రశ్నించినా ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. మండల సభల నిర్వహణ తీరును నిరసిస్తూ తొలుత బుధవారం నాటి మండల సభను తాము బహిష్కరించాలని అనుకున్నామన్నారు.

## హనుమాన్‌గుడికి ఇచ్చిన స్థల దానం చెల్లనేరదు

**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త**



తమకు చెందిన స్థలాన్ని తమకు తెలియకుండా హనుమాన్‌గుడికి విరాళంగా ఇస్తున్నట్లు ఆలయ కమిటీకి పత్రాలు ఇచ్చారని, ఇది ఎంతమాత్రం చెల్లనేరదని గూడూరుకు చెందిన వేములపల్లి రమాదేవి, ఆమె కుమారుడు నవనీత్ అన్నారు. వారం రోజుల క్రితం వేములపల్లి మోహన్ అనే వ్యక్తి తన తల్లి లలితేశ్వరి పేరుతో హనుమాన్‌గుడికి తమ స్థలాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులకు రాసి ఇచ్చిన దానిలో వాస్తవం లేదని అన్నారు. ఆ స్థలం మొత్తం తమకు సంబంధించేదని రమాదేవి, నవనీత్ తెలిపారు. ఆలయ కమిటీకి రాసిచ్చిన విశయం తెలుసుకొని కమిటీ అధ్యక్షుడిని కలిసి కూడా తమ విశయం విన్నవించామని, తమ వద్ద ఉన్న స్థల ఆధార పత్రాలు కూడా చూపించామని తెలిపారు. అయినప్పటికీ ఆ తర్వాత స్థలానికి ఉన్న ప్రహరీగోడను అక్రమంగా కూల్చివేసి చదును చేసారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసామని తెలిపారు. ప్రహరీ కూల్చివేసిన తర్వాత తాము పెట్టుకున్న పెన్సింగ్‌ను కూడా మళ్లీ తొలిగించారని ఆరోపించారు. తమకు చెందిన స్థలాన్ని తాము గుడికి ఇవ్వలేదని, ఆలయ కమిటీ ప్రతినిధులు దీనిని గమనించి స్థల ఆక్రమణను విరమించుకోవాలని వారు కోరారు. 2001లోనే తమ మామ జ్ఞాపకార్థం హనుమాన్ గుడి వెనుక కొంత స్థలాన్ని విరాళంగా ఇవ్వగా అంతవరకు ప్రహరీగోడ కూడా నిర్మించారని తెలిపారు. తమకు అన్యాయం చేస్తే కోర్టును ఆశ్రయిస్తామన్నారు.




## గూడూరులో కాంగ్రెస్ ధర్నా



**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త**

పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ పార్టీ వారు అసత్య ఆరోపణలను నిరసిస్తూ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గూడూరులో బైక్ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలో ప్రధాన వీధుల్లో బైక్‌ర్యాలీ చేపట్టి బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ వ్యతిరేక నినాదాలు చేసారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసి వాసుదేవరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీపై, నాయకులపై బిఆర్ఎస్ శ్రేణులు వ్యవహరిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. సోనియాగాంధీ చొరవతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ వారు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం పట్ల నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీరం శ్రీపాల్‌రెడ్డి, వంటి స్వామి, రసూల్, కన్నెబోయిన వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్



**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త**

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈ ధర్నా కార్యక్రమానికి హాజరు కాగా బస్టాండ్ సెంటర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ గురించి రేవంత్‌రెడ్డి అమెరికాలో మాట్లాడిన తీరు గర్హనీయమన్నారు. సిఎం కెసిఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రైతులను పట్టించుకోని పార్టీలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిపి సుజాత, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సంపత్‌రావు, సురేందర్, కటార్‌సింగ్, వెంకన్నలతో పాటు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## ఆలయ కమిటి చైర్మన్‌కు అండగా ఉంటాం

**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త**

సనాతనశివాలయం, బద్దిపోచమ్మగుడి శాశ్వత చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డిపై ఇటీవల హత్యాయత్నం కుట్ర జరిగిందని, దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని శివాలయ అధ్యక్షుడు బీరం శ్రీపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గాదె సాగర్, ప్రధాన కార్యదర్శి పెసరి శివలతో పాటు పలువురు తెలిపారు. ఈమేరకు బుధవారం శివాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించిన వీరు ఆలయ కమిటి చైర్మన్‌కు తామంతా అండగా ఉంటామని తెలిపారు. రవీందర్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు గ్రామానికి తమ సేవలందించారని, వారికి ప్రజల్లో పెరుగుతున్న అభిమానాన్ని చూసి ఓర్వలేక కొంతమంది ఆయనను హతమార్చే కుట్రలు చేస్తున్నారని వారు ఆరోపించారు. స్థానిక ఆలయాల అభివృద్ధికి కూడా ఆయన ఇతోధికంగా కృషి చేస్తున్నారని అన్నారు. కొత్తగా ఆలయాలను నిర్మించి ప్రజలకు, కుల సంఘాలకు అంకితమిచ్చారన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త**



గ్రామాల సర్వతోముఖాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. మండలంలోని భూపతిపేట, ఆదివారం పేట గ్రామాలలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆదివారంపేట గ్రామంలో బిజెపి జెండా గద్దెను హుసేన్‌నాయక్ ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేసారు. తొమ్మిదేళ్ల కాలంగా తెలంగాణా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతున్నదని, స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సీతానాగారం మాజీ సర్పంచ్ జాటోతు మాలి ఆమె భర్త మంజాతో పాటు పలువురు బిజెపిలో చేరగా వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్, జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, జిల్లా కార్యదర్శి చెల్పూరి వెంకన్న, గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయతి ఉద్యోగుల సమ్మె



**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త**

తమకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతి ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన సమ్మె గూడూరులో బుధవారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై పంచాయతి కార్మికులు శిబిరం ఏర్పాటు చేసుకొని సమ్మె కొనసాగిస్తున్నారు. కాగా బుధవారం బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు తమ పూర్తి సంఘీభావం, మద్దతు ప్రకటించారు. పంచాయతి కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని దుయ్యబట్టారు. ఆయన వెంట బిజెపి నాయకులు సురేందర్, వెంకన్న, మోతీలాల్ తదితరులు ఉన్నారు. అదే విధంగా ఆరోజు గూడూరును సందర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమ్మె శిబిరం వద్దకు రాగా పంచాయతి ఉద్యోగుల జెఎసి నాయకులు ఆయనకు వినతిపత్రం అందజేసారు. ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించే విధంగా సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు బత్తుల వెంకటయ్య, మొయినొద్దీన్, గోపాల్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కాంగ్రెస్‌కి పట్టింపులేదు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు

**వెంకటాపురం(నూగూరు), జూలై 12, ప్రభాతవార్త:**



రైతులు పట్ల తెలంగాణలో విద్యుత్ పట్ల రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యల పట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు ప్రధానరహదారిపై కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈసందర్భంగా మండల అధ్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ తెలంగాణలో రైతులను దృష్టిలో పెట్టుకొని రైతులకు మేలు అయిన 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడమే కాకుండా రైతులకు అన్ని విధాలుగా కేసిఆర్ పథకాలతో అండగా నిలుస్తుంది దానిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడమే కాకుండా తెలంగాణ రైతులను కించపరిచే విధంగా దిగజారుడు వ్యాఖ్యలు చేయడంతో ఆపార్టీ నైజం బయటపడింది అన్నారు వారి ప్రభుత్వంకాలంలో రైతు సమస్యలను గాలికి వదిలి రైతులకు మేలు చేస్తున్న ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు అని వచ్చే ఎన్నికల్లో అపార్టీకి ప్రజలే బుద్ది చెబుతారు అన్నారు ఈకార్యక్రమంలో నాయకులు వెల్పూరి లక్ష్మీనారాయణ, పిలారిశెట్టి మురళి, దర్రా దమోదర్, చిడెం నాగేష్, గాందేర్ల నాగేశ్వరావు, పూనెం శ్రీదేవి, జాగర శాంతమూర్తి, మద్దూకురి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**భూపాలపల్లి, జూలై12, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టర్ భవన నిర్మాణ పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబందిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టర్ నిర్మాణ పనులు, 100 పడకల ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకుల గది భవనాలను కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15 ఎకరాల స్థలంలో 59 కోట్ల 45 లక్షల వ్యయంతో ప్రభుత్వం సమీకృత కలెక్టర్ భవన నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని, నిధుల సమస్య లేనందున పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు కార్మికులను పెంచాలని, త్వరిత పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆగస్టు వరకు పనులు పూర్తి చేస్తే సీఎం కేసిఆర్ సమయం తీసుకొని ప్రారంభోత్సవం చేయటం జరుగుతుందన్నారు. వంద పడకల ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న రోగుల సహాయకుల వేచి ఉండేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న గది నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. టీ డయాగ్నస్టిక్ సెంటర్‌లో చేపట్టిన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ వెంట డీఈ రమేష్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం తదతరులు పాల్గోన్నారు.





## సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడొద్దు

**మహబూబాబాద్, జూలై12, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాదులు దరిచేరకుండా వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలని, పారిశుద్ధ్యంపై పంచాయతీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. 32వేల మంది నిరుపేదలకు ఇంటింటి ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెంచేందుకు ఇంటింటి సర్వే చేపట్టి జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారి రక్తనమూనాలు సేకరించి అందుకనుగుణంగా వైద్యచికిత్స చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపాలిటి అధికారులు వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం పారిశుద్ధ్యంపై ప్రధాన దృష్టిపెట్టాలని, ప్రజలకు అవగాహణ కలిగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దొమల స్ప్రె చేయించాలన్నారు. గ్రామాలలో మిషన్‌భగీరథ నీటిపై అవగాహణ కల్పిస్తూ వాటర్‌ప్లాంట్ నీటిపై పరీక్షలు చేసి పరిశుభ్రత లేని ప్లాంట్స్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించాడు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డేవిడ్, జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్‌డివో సన్యాసయ్య, వైద్యాధికారి హరీశ్‌రాజు, సిపివో సుబ్బారావు, పంచాయతీ అధికారి నర్మద, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి మంజూరి చేయడం ఎంతో అభినందనీయం

### చైర్మన్ గుంటి రజిని కిషన్

**నర్సంపేట, జులై 12, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూనే నర్సంపేటకు మెడికల్ కళాశాలను మంజూరి చేయడం ఎంతో అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ అన్నారు. బుదవారం మున్సిపల్ పాలకవర్గం టిఆర్ఎస్ కౌన్సిలర్లు ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నాటి నుంచి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు వెన్నుదండుగా ఉండి రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సంపేట ఎమ్మెల్యేగా గెలుపొందారని నాటి నుంచి నర్సంపేట నియోజకవర్గాన్ని విద్యా, వైద్య, సాగునీరు, త్రాగునీరు, రవాణా రంగాలలో ఎంతో ముందుకు తీసుకుపోయారని అదేవిధంగా నర్సంపేట పట్టణాన్ని సైతం అభివృద్ధి పథంలో పెట్టారని అన్నారు. వరంగల్ జిల్లాకు మంజూరి అయిన మెడికల్ కళాశాలను నర్సంపేటకు తీసుకురావడంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి ఎంతో ఉందని నర్సంపేట మున్సిపల్ పాలకవర్గం సుదర్శన్‌రెడ్డికి ఎల్లవేలలుగా కృతజ్ఞులుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యే విధంగా చేయాలి



**దుగ్గొండి, జులై 12, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేవిధంగా చేయాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్‌ను ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సాయమ పాలన పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సైకర్యం పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.భరత్‌కుమార్, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, యూడీసీ రవీందర్‌పాల్గొన్నారు.

## రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించిన బోయినపల్లి, చీఫ్‌విప్, ఆరూరి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

కాజీపేట సమీపంలోని అయోధ్యపురంలో ఏర్పాటు చేయనున్న రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ స్థలాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ ఎంపి పసునూరి దయాకర్ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తదితరులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపర్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని తెలంగాణ ప్రజల హక్కుగా అడుగుతున్నామని స్పష్టం చేశారు. కోచ్ ఏర్పాటుకు అవసరమైన భూమిని అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కనుక వెంటనే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్రమోడిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బీసీ కులవృత్తుల, చేతి వృత్తుల ఆర్థిక సహాయ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

బీసీ కులవృత్తులు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఎంపిడివోలను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి బీసీ కుల, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించటానికి బీసీ కుల చేతి వృత్తుల వారు ఆన్‌లైన్లో చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులకు మంజూరు చేఆయలన్నారు. లబ్ధిదారులు బీసీ కుల వృత్తుల వారి కుటుంబంలో ఒక్కరికి చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందిస్తుందని, దీనిని సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రామిరెడ్డి, పర్కాల మున్సిపాల్ కమీషనర్ శేషు, డీపీవో జగదీష్, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియకు సహకరించాలి..

### భూపాలపల్లి ఆర్డీఓ కె.శ్రీనివాస్

**మల్హర్‌రావు, జూలై 12, ప్రభాతవార్త**

తాడిచర్ల ఓసిపి బ్లాక్-1కు డేంజర్ జోన్‌లో 500మీటర్ల దూరంలో ఇండ్లు కోల్పోతున్న భూనిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పునరావాస స్థలాన్ని పంపిణీ కోసం చేపట్టే భూసేకరణలో రైతులు సహకరించాలని భూపాలపల్లి ఆర్డీఓ కె.శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు అధ్యక్షతన రైతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, గిర్ధావర్ సరిత, సర్పంచ్ రాజు నాయక్, రైతులు పాల్గొన్నారు.



